

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 20 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహాస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో

16లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 21, మార్చి 2023 16 పేజీలు




# వడగండ్ల వానతో.. కడగండ్లు



నడిగూడెం, ప్రభాతవార్త : పంట చేతికొచ్చే సమయానికి రైతులకు ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడుతోంది. ఒకటి కాగానే మరొక సమస్య వచ్చి మీద పడుతుండడంతో అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. మరో 20 రోజుల్లో యాసంగి వరి కోతలు ప్రారంభించనున్నారు. అలాగే మొక్క జొన్న పంట సైతం చేతికొచ్చే సమయం.. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు రైతులకు తీరని నష్టాన్ని కలిగించాయి. విద్యుత్ కోతలు, తెగుళ్లు, వారబంధి తదితర సమస్యలు అధిగమిస్తూ ఆశించిన పంట దిగుబడి సాధనకు రైతులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలు కోలుకోకుండా చేశాయని రైతులు వాపోతున్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ సంబంధిత శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా

2లో...

**జిల్లాలో పంట నష్టం అంచనా**

**ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ**





చిట్యాల రూరల్, ప్రభాతవార్త : కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటి వెలుగుతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంధత్వం లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ జనవరి 19 నుండి ప్రారంభించిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబరపడుతున్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండంతో తీసుకున్న వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగ్గా కనిపించక ఇబ్బందులు పడుతున్న తమకు కంటి వెలుగుతో తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి నల్లగుండాలని దీవెనలిస్తున్నారు.

2 లో..

# కంటి వెలుగు.. సమస్యలు తొలుగు

**జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు**

**41 రోజుల్లో సుమారు 3,77,214 మందికి పరీక్షలు**

**52 శాతం పరీక్షలు పూర్తి**

**కంటి వెలుగుకు విశేష స్పందన**

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ శిబిరాలకు వచ్చే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగానే అందుబాటులో ఉంటూ పరీక్షలు త్వరగా పూర్తి చేసేలా చొరవ చూపుతున్నారు. ఇచ్చిన లక్ష్యాల పూర్తికి కసరత్తు చేస్తున్నారు.

**75 బృందాల ఏర్పాటు....**

కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు 74 బృందాలతో పాటు ఒక బఫర్ బృందాన్ని ఏర్పాటు చేశారు. మండలాల్లో, పురపాలికల్లో పనిచేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిట్‌గా తీసుకుని గ్రామాలను ఎంపిక చేశారు. ఆశాలు, ఎఎన్ఎంలు, అధికారులు గ్రామాల్లో జనాభా



2లో...

# 24 నుండి వెబ్‌సైట్‌లో టెన్త్ హాల్‌టికెట్‌లు

నడిగూడెం, మార్చి 20 ప్రభాతవార్త

ఏప్రిల్ 3 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 24 నుండి ఎస్ఎస్‌బి బోర్డు వెబ్‌సైట్ నుండి హాల్‌టిక్కెట్‌లను పొందవచ్చని రా ష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు

బడి నుండి అమ్మ ఒడికి చేరే లోపే..

# అనంత లోకాలకు



-స్కూల్ వ్యాన్ డ్రైవర్ అతివేగానికి బలైన చిన్నారి

-కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు



2లో...

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

ఆ తల్లి ఉదయ్యన్నే లేచి తన కుమారుడిని చక్కగా తయారు చేసి స్కూల్ వ్యాన్‌లో నవ్వుతూ కుమారుడికి టాటా చెప్పి పంపి.. మధ్యాహ్నం సమయానికి కుమారుడు ఆకలితో ఇంటికి వస్తాడని వెయ్యి కళ్ళతో ఎదరుచూస్తూ



2లో...

# బాధితులకు సత్వర న్యాయం

నల్లగొండ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో ఎస్పీ అపూర్వరావు నేరుగా మాట్లాడి వారి సమస్యను తెలుసుకుని

# కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలకు నష్టం వాటిల్లిందో అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో రెండు రోజులుగా అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. జిల్లాలో మూడు రోజుల పాటు కురిసిన వడగండ్లు, గాలివానకు 14,500 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదికలు తయారు చేశారు. మేళ్లచెరువు మండలంలో మొక్కజొన్న, తిరుమలగిరి మండలంలో మిరప పంట, చిలుకూరు, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాల్లో వరి పొలాలు, గొట్టిపర్తి గ్రామంలో మొక్కజొన్న పంటలు దెబ్బతినగా అధికారులు పరిశీలించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎక్కువ ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వర్షపాతం కూడా ఎక్కువగా అక్కడే నమోదైంది. సుమారు రూ. 70 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొంటున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం పాలకవీడులో కూడా అధిక వర్షపాతం నమోదైంది. జిల్లాలో 23 మండలాలు ఉండగా కేవలం ఐదారు మండలాల్లోనే వడగండ్లు, గాలి వాన ప్రభావం ఉంది. పలు మండలాల్లో పెద్దగా వర్షపాతం నమోదు కాలేదు. తుంగతుర్తి నియోజకవర్గంలో గాలి వానకు పలువురి ఇళ్ల పైకప్పులు కూడా లేచిపడ్డాయి. దీంతో కొంత మేరకు ఆస్తి నష్టం సంభవించింది. వరి పైర్లు నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ యాసంగిలో కూడా దిగుబడి తగ్గి నష్టపోక తప్పదంటున్నారు. వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి రైతులకు నష్టపరిహారం మంజూరయ్యేలా ప్రభుత్వానికి నివేదికలు పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఏ మేరకు మంజూరవుతాయో వేచి చూడాలి. గతంలో కూడా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయలేదు. దీంతో రైతులు సందేహాన్ని వ్యక్తపరుస్తున్నారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల వాన, గాలి రావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పరిస్థితి తయారైందని రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పుడిప్పుడే మామిడి కాయలు కాస్తున్న నేపథ్యంలో ఈదురుగాలులు, గాలి, వడగండ్ల వానలు రావడంతో మామిడి కాయలు నేలరాలాయి. ఈ ఏడాది అనుకున్న సమయంలోనే మామిడి పూత విరగబూసినప్పటికీ ఈదురు గాలులు వీచడంతో పూతతో పాటు మామిడి కాయలు కూడా నేలరాలాయి. దీంతో మామిడి తోటల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 1300 ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. తోటలను కాంట్రాక్టుకు తీసుకున్న రైతులు నష్టాల పాలయ్యే పరిస్థితి నెలకొంది. ముమ్మందు కూడా ఈదురుగాలులు వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మరింత నష్టపోక తప్పదని మామిడి తోటల రైతులు అంటున్నారు. సహజంగా ఏప్రిల్, మే మాసాల్లో ఈదురుగాలులు వీస్తుంటాయి. ప్రతి ఏటా మామిడి తోటల రైతులు ఈదురు గాలులకు నష్టపోతుంటారు. ఈ ఏడాది మార్చిలోనే వడగండ్ల వాన, గాలి రావడంతో ముందుగానే నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ అధికారులు స్పందించి నివేదికలను ప్రభుత్వానికి పంపించి నష్టపరిహారం మంజూరయ్యేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# కంటి వెలుగు.... సమస్యలు తొలుగు

(మొదటి పేజీ తరువాయి..)

వారీగా వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, పురపాలిక చైర్మన్లు, కమీషనర్లు, కౌన్సిలర్ల సహాయం తీసుకుంటూ ఆ ప్రాంతంలో 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.

**3.77 లక్షల మందికి పరీక్షలు,,, 52 శాతం పూర్తి:**

నల్లగొండ జిల్లాలోని మొత్తం 844 గ్రామపంచాయతీలు, 8 పురపాలిక సంఘాల పరిధిలోని 182 వార్డుల్లో రెండవ విడతలో భాగంగా 7.90 లక్షల మందికి పరీక్షలు చేయాలనేది వైద్య ఆరోగ్యశాఖ ఇప్పటి వరకు 3,77,214 మందికి కంటి పరీక్షలు చేశారు. 56,817 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశారు. అలాగే ప్రిస్క్రిప్షన్ అద్దాలు 39,442 మందికి అవసరం కాగా తగిన విధంగా తయారు చేయించి ఇవ్వనున్నారు. ఇప్పటికే 16,377 ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని కొన్ని పంచాయితీలు, పురపాలికల్లోని వార్డులు ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షల్లో పలు శిబిరాలు శతశాతం చేసి ఆదర్శంగా నిలిచాయి. ప్రిస్క్రిప్షన్ రాసిన వాటికి సంబంధించి వారం, పది రోజుల్లో కళ్లజోళ్లు రానున్నాయని తెలిపారు. ఇన్ఫెక్షన్లు ఉన్న వారికి చుక్కల మందుతో పాటు ఏ, డీ, బి కాంప్లెక్స్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

**మందగిస్తున్న చూపు....**

జిల్లాలో సుమారు 7.90 లక్షల మంది ఉండగా 3,77,214 మందికి పరీక్షలు పూర్తి అయ్యాయి. చాలా మందిలో కంటి సమస్యలు వెలుగు చూస్తున్నాయి. యువత ఎక్కువగా చరవాణా, కంప్యూటర్ వినియోగంతో కంటి చూపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 40 ఏళ్లు దాటిన వారిలోనూ చూపు మందగిస్తుంది.

**శిబిరాలు ఎంతో ఉపయోగకరం: వల్లందాసు దశరథ, ఆరెగూడెం**

కళ్లు సరిగ్గా కనబడనందున చూయించుకునేందుకు కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చాను, శిబిరాల్లో కంటి పరీక్షలను బాగానే చేస్తున్నారు. నేను కంటి పరీక్షలు చేయించుకున్నాను. గ్రామాల్లో కంటి సమస్యలతో ఎందరో సతమతమవుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పేదలకు వరంగా మారింది. మాలాంటి మధ్య తరగతి ప్రజలకు ఈ శిబిరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. డాక్టర్లు కళ్లను పరీక్షించి ఉచితంగా అద్దాలు ఇచ్చారు. ఇప్పుడు నా చూపు మెరుగుపడి ంది. అద్దాల నాణ్యత కూడా చాలా బాగుంది.

**పరీక్షలు బాగా చేస్తున్నారు: ఆనగంటి బుచ్చమ్మ, పెద్దకాపర్తి, చిట్యాల మండలం**

తరుచూ తలనొప్పి వస్తుండడం వలన శిబిరానికి వెళ్లి పరీక్ష చేయించుకున్నాను. డాక్టర్లు పరీక్షలు చేసి అద్దాలు ఇచ్చారు. గతంలో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వెచ్చించి పరీక్షలు చేయించుకున్నాను. అద్దాలు కొనాలంటే కూడా ఇబ్బందులు పడేవారం. ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వంలో కంటి వెలుగు వల్ల నేరుగా గ్రామాలకే వచ్చి పరీక్ష చేసి ఉచితంగా అద్దాలు, మందులు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇప్పుడు సమస్య కొంత మేర తగ్గింది. మాలాంటి వారికి ఈ సేవలు మేలు చేస్తున్నాయి. దూర ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునే బాధ తప్పింది.

**ఇబ్బందులు లేకుండా చర్యలు: డాక్టర్ ఉబ్బు నర్సింహ, పిహెచ్‌సి వైద్యాధికారి**

కార్యచరణ ప్రకారంగా పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో నేత్ర పరీక్షలు చేస్తున్నాం. ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రోజు లక్ష్యం కంటే ఎక్కువగానే పరీక్షలు నిర్వహిస్తున్నాము. అవసరమైన వారికి రీడింగ్ కళ్లద్దాలు వెంటనే ఇస్తున్నాం. ప్రిస్క్రిప్షన్ అద్దాలు కొన్ని రోజులు గడువు పెట్టి బాధితుల ఇంటికి చేరవేస్తున్నాం. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసుకోవాలని చెబుతున్నాం.

**అందరి సహకారంతో కంటి వెలుగు శిబిరాల నిర్వహణ: డాక్టర్ కొండల్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

జిల్లాలో జనవరి 19న ప్రారంభించి జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కంటి సమస్యలు నివారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజలకు ఉపయోగపడేలా కంటి వెలుగు బృహత్తర కార్యక్రమం ప్రారంభించారని, గ్రామాల్లో ప్రజల చెంతకు కంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, దృష్టి లోపాలు, కంటి సమస్యలు ఉన్న వారు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి.

# పంటనష్టంపై నివేదికలు అందించాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్,మార్చి20,ప్రభాతవార్త:

అకాల వర్షాలకు కోల్పోయిన పంటల వివరాలపై నివేదికలు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అకాల వర్షాలకు జరిగిన పంటనష్టంపై సంబంధిత రెవెన్యూ, వ్యవసాయశాఖ, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అకాలవర్షాలకు పంటలు, ఆస్తి,ప్రాణ నష్టం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, కూలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్స్ మరామత్తులు వెంటనే చేపట్టి విద్యుత్తు సరఫరా నిలిచిన ప్రదేశాలను తక్షణం సందర్శించి పునరుద్ధరించాలన్నారు. జిల్లాలోని తొర్రూరు, దంతాలపల్లి, పెద్దవంగర, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు, కురవి,బయ్యారం మండలాల్లో పంటనష్టం వివరాలు ఇస్తూ గూడూరు మండలంలో ప్రాణనష్టం జరిగినట్లు, పెద్దవంగర మండలంలో చనిపోయిన పాడిపశువుల వివరాలు అందించాలన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి



సమగ్రవిచారణతో నివేదికలు అందించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మఠ ప్పల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మి నర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి నుండి అమ్మ ఒడికి చేరే లోపే.. అనంతలోకాలకు

(మొదటి పేజీ తరువాయి..)

ఉండగా కుమారుడు ఇక తిరిగి రాడని విన్న చేదు వార్తతో ఆ తల్లికి ఒక్కసారిగా గుండెలు పగిలేలా రోధించింది. డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగం కారణంగా విద్యార్థి నిండు ప్రాణం బలైన సంఘటన భూధాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది.

కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని హైదర్‌పూర్ గ్రామానికి చెందిన వడ్డమోనిశీను, రాణి దంపతులకు ముగ్గురు సంతానం కాగా రెండోవాడైన వడ్డమోని అభిలాష్ 8 పురపాలక కేంద్రంలో లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో 1వ తరగతి చదువుతుండగా రోజు మాదిరిగానే ఉదయం పాఠశాలకు సోమవారం నుండి ఒంటిపూట బడులు కావడంతో మధ్యాహ్నం 1 గంటలకు అదే స్కూల్‌లో తిరిగి వస్తున్న క్రమంలో భీమన పల్లి గ్రామశివారు బస్సు చేరుకున్న క్రమంలో స్కూల్ బస్సుకు డోర్ సరిగ్గా లాక్ కాకపోవడంతో ఒక్కసారిగా బస్సులో నుండి అభిషేక్ జారీ పడటంతో అదే వెంటనే వెనుక టైరు అభిలాష్‌పై వెళ్లడంతో అక్కడిక్కడే మృతి చెం దాడు. విద్యార్థులు కేకలు వేయడంతో ఒక్కసారిగా బస్సు ఆపి డ్రైవర్ చూసేసరికి అప్పటికి అభిలాష్ మృతి చెంది విగత జీవిగా పడి ఉన్నాడు.

**-సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు**

ఈ విషయం తెలుసుకున్న ఎస్సై సైదిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్ రాముని అదుపులోకి తీసుకుని మృతదేహం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి అభిలాష్ మృత దేహాన్ని తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యానికి అతివేగం కారణం తన కొడుకు మృతి చెందాడని తండ్రి శీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసు కున్న గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అల్లారి ముద్దుగా పెంచుకుంటున్న కొడుకు తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో వెళ్ళిన బస్సు వ స్తే మృత్యుదేవతగా మారి కొడుకును బలి కొనడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

# 24 నుండి వెబ్‌సైట్‌లో టెన్త్ హాల్‌టికెట్లు

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, పేపర్ కస్టోడియన్‌ల నియామకం కూడా పూర్తి అయింది. ఈ నెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో వారికి శిక్షణ కూడా ఇచ్చారు. పరీక్షలను ఎలా నియమించాలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మార్గదర్శకాలను విడుదల చేశారు. 69 పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులు 12,221 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ విద్యా సంవత్సరం 11 పేపర్ల నుండి ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. 20 ఇంటర్నల్ మార్కులు మినహాయి ంచి 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఇవ్వనున్నారు. మొదటి ప్రీఫైనల్ పూర్తి అయింది. ప్రస్తుతం సెకండ్ ప్రీఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు పూర్తి అయ్యేలోపు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి పూర్తి స్థాయి సిలబస్‌ను సకాలంలో పూర్తిగావించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు. పరీక్షలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌డే బాధితులకు సత్వర న్యాయం

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ అధికారులు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాధుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాధులపై వేగంగా స్పందించి పోలీస్ సేవలు అందజేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాధుదారుని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, అప్పుడే ప్రజల్లో పోలీస్ వ్యవస్థ మీద నమ్మకం కలుగుతుందన్నారు.

# విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

*కోదాడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తా వద్ద మా కొలువులు మాకు కావాలి అనే నినాదంతో బిజెపి కోదాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన మాట్లాడేతూ నీళ్ల, నిధులు, నియామకాలు సాధించుకోవడానికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసి అన్నింటిలోనూ స్వార్థంతో కూడుకున్న అవినీతికర నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించినటువంటి అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను పరీక్ష తేదీ కంటే ముందుగానే లీకు చేసి సంవత్సరాలకు తరబడి పోటీ పరీక్షలకు సన్నద్ధమైనటువంటి




విద్యార్థుల జీవితాలపై పిడుగు పడ్డట్లుగా చేసిందన్నారు. లీకుల వలన నాలుగు పరీక్షలు రద్దు కావడం, మిగిలిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా లీక్ అయినటువంటి అనుమానంతో యువత భయాందోళనతో కుమిలిపోతున్నారని, వారి కుటుంబాలు కూడా మనోవేధనకు గురై ఏమీ తోచని అయోమయ స్థితిలో ఉన్నారని, వీటన్నిటికి పరిష్కార మార్గం కెసిఆర్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దానికి తన కుమారుడు కెటిఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, పరీక్షలకు తయారైనటువంటి విద్యార్థులందరికీ లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, ప్రశ్నా పత్రాల లీకులకు సంబంధించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ంచాలని, టిఎస్‌పిఎస్‌సి కమిటీ మొత్తాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదరి ్శ అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, ఒరుగంటి పురుషోత్తం, వెలువోలు చిట్టి బాబు, దేవరశెట్టి సత్యనారాయణ, గాదరి పుల్లారావు, చలిగంటి ప్రమీల, గోపాలకృష్ణ, జల్లా నర్సి ంహారావు, చింతకాయల సతీష్, వంగాల పిచ్చయ్య, మునగాల శ్రీనివాస్, చిలుకూరి శ్రీనివాస్, విశ్వేశ్వరరావు, పిడతల శంకర్, రంగాచారి, నాగాచారి, నాగేంద్రచారి, గట్ల మహేశ్వరి, కొండ రవికుమార్, రౌతు కళ్యాణ్, బాలరాజు. పవన్‌కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*మునగాల, మార్చి 20 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన తుమ్మల పుల్లమ్మ, కట్ల గురవయ్యల అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పందిరి ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో ఆయన వారి పార్థీవదేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావు, ఫౌండేషన్ సభ్యులు జలంధర్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోల్డ్ లోన్ ప్లాజా ప్రత్యేక విభాగం ప్రారంభం

*మునగాల, మార్చి 20 ప్రభాతవార్త*



స్థానిక కెనరా బ్యాంకు శాఖ నందు సోమవారం వరంగల్ - 1 రీజనల్ మేనేజర్ సివి రాంబాబు గోల్డ్ లోన్ ప్లాజా ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఖాతాదారులతో మాట్లాడుతూ కెనరా బ్యాంకు నందు వేగవంతమైన బంగారు రుణాలను అందించుటకు గాను ప్రత్యేక విభాగమైన బంగారు రుణాలను అందించుటకు గాను ప్రత్యేక విభాగమైన గోల్డ్ లోన్ ప్లాజాను ప్రారంభించినట్లు తెలిపారు. కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే ఖాతాదారులకు బంగారు రుణాలను అందించడం ప్లాజా యొక్క ఉద్దేశ్యమన్నారు. ముందస్తు చెల్లింపు చార్జీలు ఉండవని, ఒకవేళ బ్యాంకులో అకౌంట్ లేనిచో వారికి అకౌంట్ ఓపెన్ చేసి బంగారు రుణ ం కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయదారులకు, చిన్న, మద్య తరగతి వ్యాపారులకు అతి తక్కువ వడ్డీకే బంగారు రుణాలను ఇస్తున్నట్లు తెలిపారు. గ్రాముకు అత్యధిక రుణాన్ని అతి తక్కువ వడ్డీకి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ మధుసూదన్, బా ్యంకు సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలి

*అనంతగిరి, మార్చి 20 ప్రభాతవార్త*



పేపర్ లీకేజి ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక భాద్యత వహించి అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి టిఎస్‌పిఎస్‌సి బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని బిజెపి జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు బానోతు బాలసుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గోల్‌తండా గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అసమర్ధ ప్రభుత ్వ పాలనతో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి నుండి విడుదలైన నోటిఫికేషన్ల అర్హత పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాల లీకేజికి నైతిక భాద్యత వహిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేసి మంత్రి కెటిఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## విచారణ జరిపించాలని డిమాండ్

*నడిగూడెం, మార్చి 20 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజి సంఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ డిమాండ్ చేశారు. అందుకు కారణమైన వారిని కఠిన ంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోకపోవడంతో ప్రశ్నాపత్రాల లీకేజి జరగడంతో లక్షలాది మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. నెలల తరబడి వేల రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకున్న నిరుద్యోగులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రశ్నాపత్రాల లీకేజిలు జరగడం ఇదే ప్రథమమన్నారు. నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆయుష్మాన్ భారత్‌ను ఉపయోగించుకోవాలి

*నడిగూడెం, మార్చి 20 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఉపయోగించుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. ఈ పథకం కింద రూ. 5 లక్షలు ఉచిత వైద్య సదుపాయాలు అందుతాయన్నారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారంతా సిఎస్‌సి సెంటర్లలో నమోదు చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త*



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఈ నెల 27న ఢిల్లీలో తలపెట్టిన ధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు పేరొ ్కన్నారు. సోమవారం పట్టణంలోని ఎంఎస్ కళాశాల ఆవరణలో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, పిడమర్తి వెంకట్రావ్, అంజయ్య, శ్రీనివాస్, ఏపూరి సత్యరాజు, పిడమర్తి చిన్న వెంకట్రావ్, ప్రవీణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*నడిగూడెం, మార్చి 20 ప్రభాతవార్త*



మండల కేంద్రమైఐన నడిగూడెంకు చెందిన గ్రామపంచాయితీ మల్టీపర్పస్ వర్కర్ ఎల్. లింగయ్య మృతి చెందడంతో సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన కుక్కడపు సతీష్ రూ. 1000 అందజేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ చాలీచాలని వేతనాలతో ఇబబ ందులు పడుతున్నారు. వేతనాలను పెంచి నెలవారీగా అందజేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాతకొట్ల శ్రీను, దున్నా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాల్లో కిట్స్ విద్యార్థినిల ఎంపిక

*కోదాడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు హైద్రాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థ అయిన కోడ్ వర్ ్థలో 44 మంది నియామకం అయినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. కోడ్ వర్ ్థ సాఫ్ట్‌వేర్ సంస్థకు ఎంపిక అయిన 43 మంది విద్యార్థినిలకు ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఒక్కొక్కరికి వార్షిక వేతనం రూ. 3.50 లక్షల నుండి 9 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. నియామకం అయిన విద్యార్థినిలను కళాశాల అకాడమిక్ సలహాదారు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అడ్వయిజర్ డాక్టర్ నాగార్జునరావు, ఏవో కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, టీపీవో ఎజాజ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*కోదాడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*



మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గల్ఫ్ సమయం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మండల పరిషత్ అధికారులు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, పంచాయితీ కార్యదర్శులు, గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 25న కోదాడకు రానున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె, మార్చి 20, ప్రభాతవార్త:



బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య యాత్ర మార్చి 25న కోదాడకు రానున్నదని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కిన్నెర పోతయ్య, నాయకులు గిద్దె రాజేష్, దోసపాటి శ్రీను, నవిలే వెంకన్న, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తిపురస్కారం

మోతె, మార్చి 20, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పద్మక్క టైలరింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకురాలు పూసోజు పద్మాకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వరంగల్లోని వినిశెట్టి ఈశ్వరయ్య స్మారక సేవా సమితి వారు ఈ నెల 19న మహిళా శక్తి పురస్కారం అందిజేసినట్లు సోమవారం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారంతోపాటు ఆమెకి మెమోరండం అందజేసి శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. పద్మకు అవార్డు రావడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అద్యక్షులు రవికుమార్, అంజనీదేవి, సరోజిదేవి, మాత సేవ ట్రస్టు చైర్మన్ డా. కుసుమ విజయ, డా. శంకర్‌నారాయణ, సాధాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన చైర్మన్

ఆలేరు, మార్చి 20, ప్రభాతవార్త:



ప్రభుత్వం పేదింటి ఆడిబిడ్డల కుటుంబాల్లో వెలుగును నింపాలని సంకల్పంతో కళ్యాణలక్ష్మి షాదీముభారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో 15 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పంపినీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేస్, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆర్ టీపీ మెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్లు బేతి రాములు, కందుల శ్రీకాంత్, మాజీ ఇంచార్జి సర్పంచ్ దాసి సంతోష్, కోఆప్షన్ మెంబర్ సీస రాజేష్, పట్టణ ఉపాధ్యక్షులు బింగి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

తుంగతుర్తి, మార్చి 20, ప్రభాతవార్త:

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. టీఎస్పీఎస్సీ చైర్మన్‌తో పాటు మిగతా సభ్యులందరినీ తొలగించి పూర్తిగా ప్రక్షాళన చేసి కొత్తవారిని నియమించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని ప్రశ్న పత్రాలు లీకేజీ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. లక్షలాది నిరుద్యోగ యువత ఆశయాలను ప్రభుత్వం తుంగలో తొక్కి లీకేజీలను ప్రోత్సహిస్తుందన్నారు. లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి అందుకు బాధ్యులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రామలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



నియోజకవర్గ కన్వీనర్ కాపా రవి, మండల పార్టీ అద్యక్షులు గాజుల మహేందర్, మాజీ జెడ్‌పీటీసీ పేరాల పూలమ్మ, నాయకులు మేడబోయిన యాదగిరి, బూతం సాగర్, శంకర్, జమ్ము రమేస్, బంగారు రాజు, కడియం సోమన్న, కత్తుల నరేష్, సందీప్, నవీన్, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను విష్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం: పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్, మార్చి 20, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని కాంగ్రెస్ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేస్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్రలో భాగంగా మండలంలోని దుబ్బాతండా, లాల్‌సింగ్ తండా, మహమ్మద్ పురం గ్రామంల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయ్యడంలో పూర్తిగా విఫలమైందని, మిషన్ భగీరథ పేరులో 45 వేల కోట్ల ప్రజా ధనాన్ని దండుకొని ఏ ఒక్క గ్రామానికి పూర్తిగా మంచినీరు ఇచ్చిన పాపాన పోలేదని, రైతులకు రుణమాపీ చెయ్యక పోగ ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హాయంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని రానున్న రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని



తనను ఆశీర్వదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండేటి పవన్, మాజీ కోఆపరేషన్ సభ్యులు యాట ఉపేందర్, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, షేక్ ఫరూక్, దారావత్ వెంకన్న, మామిడి సోమయ్య, కొండేటి లచ్చయ్య, వెంకన్న, ఉపేందర్, బాస్కర్, జగపతి, కర్నాటి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

ఆలేరు, మార్చి 20, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమిషన్‌లో పేపర్ లీక్ బాద్యులను కఠినంగా శిక్షించాలని, బీజేపీ పార్టీ ఆలేరు నియోజకవర్గ స్థాయి నిరసన దీక్షను పట్టణ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్‌లు హాజరై ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో హరి శంకర్ మాట్లాడుతూ సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు ఆదేశించాలని టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను పదవి నుండి తొలగించాలని, పరీక్షలకు ప్రిపేర్ అయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక్కో లక్ష రూపాయల నష్టపరిహారంను చెల్లించాలని అసమర్థ మంత్రి కేటీఆర్ వెంకటనే మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి పులి పాలుపుల మహేష్, బందెల సుభాష్, కల్లెం రాజు, జంపాల శ్రీనివాస్, కమిటీ కారి కృష్ణ, ఐలి సందీప్, శంకర్, మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పనా, బీజేవైఎం పట్టణ అద్యక్షులు పెరపు ఆనంద్, కంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: కల్పన

ఆలేరు, మార్చి 20, ప్రభాతవార్త:



నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలో స్థానిక సిల్క్ నగర్‌లో ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డు నమోదు కార్యక్రమం సీఎస్సీ సెంటర్ నిర్వాహకులు పటేల్ వంశీరెడ్డి ఆన్లైన్ చేశారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ 5 లక్షల ఉచిత వైద్య సదుపాయాలు అందుతాయని ప్రజలకు వివరించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరూ నమోదు చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. నర్సింహులు, చింతకింది కీర్తి, శీలం రామకృష్ణ, తీపి రెడ్డి మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సార్... ఒక్కసారి ఎమ్మెల్యే టికెట్ అవకాశం ఇవ్వరా..

### రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్

తుంగతుర్తి, మార్చి 20, ప్రభాతవార్త:

టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి తాను బీఆర్ఎస్ పార్టీలో ఉండి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశామని తనకు ఒక్కసారి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలిచి తీరుతామని రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో వెలిసిన వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా పదివేల రూపాయలు అందజేసి మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి తాను కేసీఆర్ వెంట ఉంటూ తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను అమలు చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూస పెళ్లి బిక్షం, ఒరుగంటి సత్యనారాయణ కృష్ణ, రవి, రాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది పురస్కారాల అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు సోమయ్య

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*




తిరుమలగిరి మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లగుండ్ల సోమయ్యకు ఉగాది పురస్కారాల అవార్డు దక్కింది. సృజన ఆర్ట్ క్రియేషన్ కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కార 2023 అవార్డు ఆదివారం రాత్రి హైదరాబాదులో తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌డెంట్ చైర్మెన్ డా.వేణు గోపాలచారి, అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసుదనచారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ విద్య బోధనలతో పాటు పేద పిల్లలకు సమాజ సేవలో విద్యార్థులను బడిలో చేర్పించడం పేద పిల్లలకు సహకారం అందించినందుకు గాను ఈ అవార్డు ప్రకటించినట్లు చెప్పారు. ఈ అవార్డు దక్కడంతో ఎంతో సంతోషంగాను నాకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*



ఆకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ కోరారు. సోమవారం మండలంలోని లాక్య తండా, మర్రికుంట తండా, భూక్య తండా, మామిడాల, వెలిశాల గ్రామాలలో పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని వారికి నష్ట పరిహారం ఎకరాకు వరికి 60 వేలు, మిర్చికి లక్ష, మొక్కజొన్నకు 80 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

## 28 వరకు బుకింగ్

*నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త*

శ్రీరామనవమి రోజు ఎంతో వైభవంగా నిర్వహించే భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్యకళ్యాణోత్సవానికి ప్రత్యక్షంగా హాజరు కాలేక పోయినా స్వామి వారి సన్నిధిలో తమ పేర స్వామి వారి అంతరాలయంలో అర్చన మరియు ముత్యాల తలంబ్రాలు పొందడానికి అద్భుతమైన అవకాశాన్ని తపాలాశాఖ కల్పించిందని, రూ.450/- చెల్లించిన వారికి అంతరాలయంలో అర్చన ముత్యాల తలంబ్రాలు, రూ.150/- చెల్లించిన వారికి స్వామి కళ్యాణంలో వినియోగించిన రెండు ముత్యాలు తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా అందించే ఏర్పాట్లు చేశామని నల్లగొండ నార్త సబ్‌డివిజన్ తపాలా ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెండు సువల బుకింగ్ ఈ నెల 28 వరకు చేపుకోవచ్చని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## చదువుతోపాటు తండ్రికి తోడుగా

*నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త*

బిటెక్ చదువుతూ వికలాంగుడైన తన తండ్రికి చేదోడుగా అర్చకత్వంలో సహకరిస్తూ చిన్న వయసునుండే తన బాధ్యతను నిర్వహిస్తున్న యువపురోహితునికి గ్రామపెద్దలు ప్రజలు ఘనంగా సన్మానించారు.గత మూడు రోజులుగా మండలంలోని నైబాయి గ్రామంలో అంగరంగవైభవంగా నిర్వహించిన శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో నవగ్రహ, గణపతి, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యుల కుమారుడు ఉత్తరపల్లి మణికంఠాచార్యులకు తోడుగా అన్ని కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను అతను తన వారసత్వ కర్తవ్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా భాద్యతలను చేపట్టడంపట్ల యడవెల్లి గ్రామ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, నైబాయి గ్రామ ప్రజలు, పెద్దలు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు అల్పహారం అందించని ఉపాధ్యాయులు

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు అందించే అల్పహారం ఐదు రోజులుగా విద్యార్థులకు అందించలేదన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు రోజు అల్పహారం అందించడానికి 15 రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి కేటాయించింది. వీరికి పరీక్షలు అయిపోయేంత వరకు అల్పహారం అందించాల్సి ఉండగా అయితే ఈ నెల 1వ తేది నుండి ఐదు రోజుల పాటు అందించాల్సి ఉండగా వారు మాత్రం అల్పహారాన్ని అందించినట్లుగా రికార్డులో రాసుకున్నారని విశ్వాసనీయ సమాచారం ద్వారా



ప్రధానోపాధ్యాయులు వారి తల్లి చనిపోవడంతో ఇంచార్జికి అప్పగించి వెళ్లిపోవడంతో ఉన్న ఉపాధ్యాయుడు విద్యార్థులకు అల్పహారం అందించలేదని పలువురు విద్యార్థుల ద్వారా తెలిసింది. అలాగే పాఠశాలల్లోని కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను మోకాళ్లపై నిల్చోబెట్టి కఠినంగా దండిస్తున్నట్లు తెలిసింది. దీనిపై జిల్లా అధికారులు విచారణ జరిపి అల్పహారం అందించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అల్పహారం అందించలేదని ఏంఇఓ శాంతయ్యను వివరణ కోరగా ఒకరోజు మాత్రమే అందించలేదని ఆయన చెప్పారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు

*నాగారం 20 ప్రభాతవార్త*



మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను నాగారం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి జిల్లా నాయకురాలు, మాజీ జడ్పీటిసి పేరాల పూలమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు ఈటెల రాజేందర్ అని అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడబోయిన యాదగిరి, బిజెవైఎం మండల అధ్యక్షులు పడమటింటి గిరిప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కన్నెబోయిన సాయిలు, ఎల్లచారి, రాములు, సోమన్న, శ్రీను, సోమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యసాయ అధికారి

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల, వెలిశాల గ్రామాలలో ఈదురు గాలులు వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ రైతులతో కలిసి సోమవారం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వాన ఈదురు గాలులుతో దెబ్బతిన్న వరి పంట వివరాలను సేకరించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని చెప్పారు. ఆయన వెంట ఏఓ వెంకటేశ్వర్లు, ఏఇఓ వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్ ఉపేందర్, ఎర్ర శ్రీనివాస్, వేముల రాములు, రమేష్, ఐలయ్య, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు - ఎమ్మెల్యే

### చిల్లర వివాదాలతో స్థాయిని తగ్గించుకుంటున్నారు

*నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త*

బిజెపి నాయకులు యువతను తప్పుదోవ పట్టిస్తూ చదువులు, ఉద్యోగాలు వద్దు యుద్ధ చేద్దాం అంటూ నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువవుతున్న బీఆర్ ఎస్‌పై విపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ వ్యవహారంలో బండి సంజయ్‌వి అజ్ఞానపు మేట లేనని, దేశంలో బిజెపి పాలిత ప్రాంతాలలోనే ప్రశ్నపత్రాల లీకేజీల వ్యవహారాలు బయట



పడుతున్నాయని ఆయన అన్నారు.బిజిపి పాలనలో పేదలకు మొండి చెయ్యి చూపిస్తూ, మాట వినని నాయకులపై ఐటి ఈడి దాడులు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంక్షేమ కార్యక్రమానికి అడ్డుకట్ట వేస్తున్నారని ఆరోపించారు. నల్లధనాన్ని వెలికితీస్తామని నోట్ల రద్దు కార్యక్రమానికి తెరలేపి అతి పెద్ద స్కామ్ చేశారని అన్నారు.సంక్షేమ పథకాలతో దూపుకెళుతున్న టీఆర్‌ఎస్‌ను ఎదుర్కోలేకే విపక్షాలు చిల్లరమల్లర చేష్టలకు ఒడిగడుతున్నారని. తలతోకా లేని వాదనలతో బట్టి విక్రమార్క తన స్థాయి తగ్గించుకుంటున్నారని. మహిళలపై తమకు అపార గౌరవ ముందని, భావోద్వేగాలకు లోనై తాను మహిళా నాయకురాలు పట్ల చేసిన వ్యాఖ్యలను అన్యధా భావించవద్దని, తన మాటల వెనుక ఎటువంటి దురుద్దేశం లేదని, తన మాటలకు వీపరీతార్ధాలు తీసి మిడియాలో హల్‌చల్ సృష్టిస్తున్నారని ఆయన అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు సన్మానాలు చేస్తూ గైరవించే సంస్కృతి తనదని ఆయన అన్నారు.సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

*నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త*

అనుకోకుండా చోటుచేసుకున్న వాతావరణ మార్పులతో మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.శనివారం వీచిన ఈదురు గాలులకు మండలంలోని అమ్మనబోలు గ్రామంలో కొల్లోజు రామాచారి ఇంటి పైకప్పు కూలి వారి కుటుంబ సభ్యులకు తీవ్రమైన గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మీ రాంరెడ్డి వెంటనే వారి నివాసానికి తరలి వెళ్ళి అక్కడి పరిస్థితులను సమీక్షించారు.వారికి తక్షణమే ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం తెలిపారు.ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## ఆర్థిక సహాయం అందజేత

కనగల్, మార్చి 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన రామలింగయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ లింగయ్య పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్యకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు సీత నాగరాజు, సింగం సత్తయ్య, యర్రమాద చిన వెంకటరెడ్డి, అయితగోని రాజు, నాగబెలిల రాజు, ఇటికాల రాము, కందిమళ్ల దుర్గారెడ్డి, ఇటికాల కృష్ణయ్య, పగిడిమర్రి యాదగిరి, వెంకన్న, నాగబెల్లి వెంకన్న, పెరిక వెంకన్న, బన్నీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవమ్మ జాతరలో ప్రత్యేక పూజలు చేసిన రామరాజు యాదవ్


కనగల్, మార్చి 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని బాబాసాహెబ్‌గూడెం గ్రామంలోని యాదవుల ఆరాధ్య దైవం గంగాదేవమ్మ జాతర మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీత కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్కు అందజేత

శాలిగౌరారం, మార్చి 20 ప్రభాతవార్త



శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు బొమ్మగాని లింగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి పడి మృతి చెందాడు. దహన సంస్కారాల నిమిత్తం మృతుని లింగయ్య సరమ్మ కు రూ. 25 వేల చెక్కును నకిరేకల్ ఎక్సైజ్ సిఐ టి. శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరు సర్పంచ్ వేముల లింగయ్య, మాజీ సర్పంచ్ భూపతి యాదయ్య, గ్రామ గీత కార్మిక సంఘం అధ్యక్షులు సైదుల వెంకన్న, రంగు భిక్షం, కప్పల శ్రీనివాస్, సైదుల శ్రీను, బుసిగంపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి దుర్మార్గమైన చర్య

చిట్యాల, మార్చి 20 ప్రభాతవార్త

తీన్మార్ మల్లన్న నిర్వహిస్తున్న క్యూ న్యూస్ ఆఫీస్‌పై జరిగిన దాడి దుర్మార్గ చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. కార్యాలయంపై దుండగులు చేసిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, ఆ హక్కును భయపెట్టి, బెదిరించి దౌర్జన్యాలకు పాల్పడి ప్రజా గొంతును నొక్కాలనుకోవడం సరికాదన్నారు. దాడి చేసిన దుండగులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీ గురుకుల కార్యదర్శి మల్లయ్యభట్టును సస్పెండ్ చేయాలి

నల్లగొండ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త

బీసీ గురుకులాల కార్యదర్శి మల్లయ్య భట్టును వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లేపల్లి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల ఆర్‌సీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసనగా ఈ రోజు ధర్నా చేపట్టినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాల ఘటన అత్యంత దారుణమన్నారు. స్నానపు గదులు లేక ఆరుబయట నీటి సంపు వద్ద స్నానపు గదులు లేక ఆరు బయట నీటి సంపు వద్ద స్నానం చేస్తూ ముగ్గురు విద్యార్థులపై పక్కనే ఉన్న ప్రహరీ గోడ కూలీ దాని కింద పడి ఒక విద్యార్థి మృతి చెందగా



ముగ్గురు గాయాలపాలయ్యారన్నారు. వారిలో ఒకరి పరిస్థితి ఇంకా విషమంగానే ఉందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలోని బీసీ గురుకుల ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించి తక్షణమే ప్రిన్సిపాల్, ఆర్‌సీవోను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దాంతో పాటు మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా కాసులకు కక్కుర్తి పడి శిథిలావస్థకు చేరిన అద్దె భవనాలను తీసుకుని బీసీ గురుకులాలను ఏర్పాటు చేయడం దురదృష్ట కరమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడియాదవ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మున్నాస ప్రసన్నకుమార్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడీ రాందేవ్, కారింగుల నరేష్‌గౌడ్, సింగం లక్ష్మీనారాయణ, కొంపల్లి రామన్నగౌడ్, వెంకటేశ్వర్లు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్ భాద్యులను కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ భాద్యులను కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, టిఎస్‌పిఎస్ చైర్మన్, సెక్రటరీలను పదవి నుండి తొలగించి, ఐటి మంత్రి కెటిఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ నిరుద్యోగ యువత నోట్లో మట్టి కొట్టి తన ఇంటికే ఐదు ఉద్యోగాలు ఇచ్చుకున్న కెసిఆర్ ఇప్పుడు బిఆర్ఎస్ నేతల పుత్రరత్నాలకు, బంధువులకు ప్రభుత్వ కొలువులు ఇప్పించే కుట్ర చేశారన్నారు. ప్రభుత్వ నియామకాల్లో అక్రమాలకు పాల్పడి 30 లక్షల మంది యువతీ యువకుల జీవితాలను నాశనం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు అన్యాయం చేసి అనర్హులకు




ఉద్యోగాలిప్పిస్తున్న కెసిఆర్ తనయుడు కెటిఆర్‌ను తక్షణమే కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలన్నారు. సిఎం కుమారుడు ప్రమేయం ఉన్న నేపథ్యంలో ఆయన నియమించిన సిట్‌తో నిష్పక్షపా విచారణ ఎలా సాధ్యమని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు అభ్యంతరం ఎందుకన్నారు. నయీం డైరీ, టాలీవుడ్ డ్రగ్స్ కేసు, మియాపూర్ ల్యాండ్ కేసు, ఇంటర్మీడియెట్ స్టూడెంట్స్ సూసైడ్ కేసు తరహాలోనే పేపర్ లీకేజి కేసును సైతం సిట్‌కు అప్పగించి పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులను వంచించిన కెసిఆర్ ప్రభుత్వం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య, నిమ్మల రాజశేఖం రెడ్డి, దాయం భూపాల్‌రెడ్డి, జిల్లాల పార్టీ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రతినిధులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, సహ ఇంచార్జిలు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, టిఎస్‌పిఎస్‌సి భాదితులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 నుండి సిపిఐ ప్రచార జాతలు

నల్లగొండ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత ్వం అనుసరిస్తున్న కార్పోరేట్, మతోన్మాదం, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే ప్రచార జాత, పాదయాత్రలను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిపిఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తూ రాజ్యాంగ లౌకిక సామాజిక విధ్వంసాన్ని సృష్టిస్తూ దేశంలో ఫాసిస్టు పాలన సాగిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ఏప్రిల్ 14 నుండి దేశవ్యాప్తంగా బిజెపి కు హఠావో దేశ్ కి బచావో నినాదంతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని బిజెపి నిలబెట్టుకోలేదన్నారు. కృష్ణా నదిలో తెలంగాణకు జల వాటా తేల్చకుండా జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం సీపీఐ పెద్ద ఎత్తున పోరాటం




నిర్వహించడం జరిగిందని, అయినా నేటికీ ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. పేపర్ లీకేజిలో ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని, పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ప్రక్షాళన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా నర్సింహారెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రావణ్‌కుమార్, బంటు వెంకటేశ్వర్లు, వెంకటరమణ, పబ్బు వీరస్వామి, అంజాచారి, రామచంద్రన్, తీర్పరి వెంకటేశ్వర్లు, బొల్గూరి నర్సింహ, రమ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ

నల్లగొండ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త

గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర ్యంలో సోమవారం పట్టణంలోని టిఎన్‌జీవోస్ భవనంలో ఉచిత కోచింగ్‌కు హాజర వుతున్న (ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్ - 4) అభ్యర్థులకు 15 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులచే రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను దాదాపు 400 మంది అభ్యర్థులకు ఉచితంగా ప ంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి పాల్గొని స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసి పాశం రాంరెడ్డి, శ్రావణ్‌కుమార్, పెన్పనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు యామా దయాకర్, అయితగాని సా ్వమిగౌడ్, మందడి మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ బిఆర్ఎస్ నాయకులు హన్ను, ఫ్యాకల్టీ శ్రీనివాస్, శ్రావణ్, ఎంజి యూనివర్సిటీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్దం

మునుగోడు, మార్చి 20 ప్రభాతవార్త



నిరుద్యోగ యువకుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాట మాడుతుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజిపై ప్రభుత ్వ వైఖరికి నిరసనగా మునుగోడు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధ ం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రం లీకేజి బయటపడి వారం రోజులు అవుతున్నా ఇంత వరకు పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్‌ను తొలగించలేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకుని ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయిన నిరుద్యోగ విద్యార్థి, యువకులకు ప్రశ్నాపత్రం లీకేజితో పరీక్ష నిర్వహణపై నమ్మకం పోయిందన్నారు. మంత్రి కెటిఆర్, సంబంధీకుల మీద ఆరోపణలు వస్తుంటే నాకేమి సంబంధమని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడక పోవడం భాద్యతారాహిత్యానికి నిదర్శనమని చెప్పారు. నష్టపోయిన నిరుద్యోగులకు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, మండల పార్టీ కన్వీనర్ రావెల ఆంతోని, నాయకులు ఏర్పుల సుదర్శన్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నెట్టు శ్రీకాంత్, పగడాల లింగయ్య, పొడపంగి సైదులు, పందుల రాములు, అడవయ్య, పందుల నరసింహ, ఆరోగ్యం, బొడ్డు రాములు, కొన జగన్నాథ ం తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్ట సిద్దాంతి లక్ష్మణమూర్తికి ఆర్యభట్ట సమ్మాన్ అవార్డు

శాలిగౌరారం, మార్చి 20 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్ట పండితులు డాక్టర్ శేషబట్టర్ లక్ష్మణమూర్తి సిద్దాంతికి ఆర్యభట్ట సమ్మాన్ అవార్డు దక్కింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని పట్టణంలో విక్రమ విశ్వవిద్యాలయం వారు విశ్వ జ్యోతిష్య దినోత్సవాన్ని ఈ నెల 19న ఆదివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శేషబట్టర్ లక్ష్మణమూర్తి సిద్దాంతికి ఆర్యభట్ట సమ్మాన్ అవార్డును విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అఖిలేష్‌కుమార్ పాండే అందజేశారు. ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్మణమూర్తి సిద్దాంతికి శ్రీ గురు అవార్డు అందజేసింది. లక్ష్మణమూర్తి జ్యోతిష్య రంగంలో చేసిన విశేష కృషికి పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# స్వచ్ఛభారత్ మిషన్‌పై శిక్షణ కార్యక్రమం

నిడమనూరు, మార్చి 20 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణలో మొదటి రోజు స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్‌బాబు, ఓడిఎఫ్ ప్లస్, ఓడిఎఫ్ సుస్తిరత, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ మీద శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అనంతరం నీటి నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ప్రణాళిక గురించి వివరించారు. ఈ శిక్షణ కార్య క్రమాన్ని ఎంపిపి బొల్లం జయమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్‌కుమార్, ఎంపీవో రామలింగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు, ఎపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘ బంధం సభ్యులు, విఓఎలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాటీ టీచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నిడమనూరు, మార్చి 20 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంఈవో ఎల్. బాలు పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 25 వేల ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ మెటీరియల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనుకుమార్, ఉపాధ్యాయులు ఝాన్సీ, విజయ్, లక్ష్మి, వాలంటీర్లు స్వాతి, ఉమ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన మైనార్టీ కార్పోరేషన్ ఇంటర్వ్యూ

చిట్యాల, మార్చి 20 ప్రభాతవార్త



వచ్చే ఆర్థిక స ంవత్సరం మైనార్టీ కార్పోరేషన్ నుండి రుణాలు పొందడానికి ధరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ధరఖాస్తు చేసుకున్న 50 మంది అభ్యర్థులకు గాను 44 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మున్సిపల్ కమీషనర్ రామదుర్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూలలో మెప్మా విభాగం టీఎంసీ సరిత, ఎస్‌బిఐ, కెనరా బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకుల మేనేజర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఈటెల జన్మదిన వేడుకలు

చిట్యాల, మార్చి 20 ప్రభాతవార్త



బిజెపి నాయకుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జన్మదినో త్సవాన్ని చిట్యాలలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వ హించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు శేపూరి రవీందర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంజి గోవర్ధన్, గుండాల నరేష్‌గౌడ్, రావుల వెంకన్న, పల్లపు దుర్గయ్య, రాజశేఖర్, దండ్ల రాజులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

వలిగొండ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పీసరి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిత్తపురంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామశాఖ నూతన అధ్యక్షునిగా పీసరి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొంతం ఎల్ల గౌడ్, నలబోలు బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా చిన్నం స్వామి, మరికొంత మందికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సతిరెడ్డి, సామ రాంరెడ్డి, అరూర్ నర్సింహ, కాసుల వెంకన్న, కందాడి సోమిరెడ్డి, పల్లెర్ల సుధాకర్, సలిగంజి బిక్షపతి, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన రాచమల్ల సాయమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చి రూ.5వేలను సోమవారం సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డిలు మృతురాలి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రాంరెడ్డి, కొంతం శ్రీనివాస్, భీమగాని మచ్చగిరి, తుమ్మల దర్మారెడ్డి, కందుల బిక్షం, చిన్నం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రగతి కళాశాలలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ప్రభాతవార్త:

స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాలలో అపొలో పార్మసి ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించే జాబ్ మేళాకు ఆసక్తిగల డి-ఫార్మసి, బి-ఫార్మసి, ఎం-ఫార్మసి, డిగ్రీ, ఇంటర్, పదవ తరగతి చదివిన వారు వలిగొండ, చౌటుప్పల్, హైదరాబాద్ ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటున్నదని, ఆస్తకి గల వారు పాల్గొనాలని ప్రిన్సిపాల్ పబ్బు వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

## -గుడిపాటి మధుసూదన్‌రెడ్డి

తుర్క పల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కోసం నిర్మాణం చేపట్టారు. అది పూర్తి స్థాయిలో నిర్మాణం కాకుండా ఆగడంతో సోమవారం దత్తాయిపల్లి స్కూల్‌ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుపల్లి గ్రామస్తుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి సందర్శించి ఆ భవనానికి రేకులతో నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తలు ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దుర్గ రెడ్డి, ధ్యానబోయిన మల్లేష్, దేవరుప్పుల బాలయ్య, ఐలయ్య, మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## : సర్పంచ్ గుగులోత్ శంకర్

మోతె, మార్చి 20, ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుగులోతు శంకర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గోల్ తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించారు. కంటి చూపులో లోపాలు ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా మందులతో పాటు, కళ్లజోళ్లను అందిస్తుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలు

### జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి





తిప్పర్తి, మార్చి 20, (ప్రభాతవార్త) : కార్పొరేట్ దీటుగా పాఠశాలలు ఉన్నాయని నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జడ్పీటీసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలోని ఇండ్లూర్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు జరగడం చాలా అభినందనీయమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో స్టేజి మీద అలరించారు. ఇంగ్లీష్ బోధన గురించి విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడుతూ వచ్చిన అతిధులను తల్లిదండ్రులను ఆశ్చర్యపరిచే విధంగా ఇంగ్లీష్‌లో మాట్లాడడంతో తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు. రామ్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇంగ్లీషు మీడియం విద్య బోధనతోపాటు వసతులు కల్పిస్తూ పాఠశాలల దశ మార్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ దీటుగా ఏ మాత్రం తీసుకోకూడదనే సంకల్పంతో గ్రామంలో ఉన్న దాతలు కూడా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామ సర్పంచ్ మార్తా శ్రీదేవి సైదులు పక్కగ్రామాలనుంచి సొంత ఖర్చులతో ఆటో పెట్టి పిల్లలను ప్రభుత్వ పాఠ శాలలకు తీసుకురావడం సర్పంచ్ దంపతులను అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ప్రధానో పాధ్యాయులు వీరాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి మండలంలో ఐదు పాఠశాలలో ఎంపిక కావడం జరిగిందని ఇందులో భాగంగా ఇండ్లూర్ పాఠశాల ప్రథమ స్థానంలో ఉన్నదని ఈ పాఠశాల ఎంపిక అయితే అభివృద్ధి ఖర్చుల కింద రూ.40లక్షలు రూపాయలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి, మాజీసర్పంచ్ వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొర్ల పంపిణీ పథకం ద్వారా లబ్ది పొందిన యాదవ, కురుమ కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనం: చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్





నకిరేకల్, మార్చి 20, (ప్రభాతవార్త) : నకిరేకల్ నియోజకవర్గం మండలపురం గ్రామంలో కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకం ద్వారా లబ్ది పొందిన యాదవ, కురుమ కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ మండలపురం గ్రామానికి నన్ను ఆహ్వానించిన ప్రతి ఒక్క యాదవ, కురుమ సోదరులకు పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదాలు. 2017లో ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రి వర్యులు తలసాని యాదవ్ మార్గదర్శకత్వంలో మండలపురం గ్రామంలో మొదటి విడుతలో 42 మంది లబ్దిదారులకు 31700 డిడి కట్టిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి సబ్సిడీగా 93,300 అందించడం జరిగింది. మొత్తం ఒక లక్షా ఐదువేలతో కలుపుకొని 42 మందికి 52లక్షల 50వేలు రూపాయలు రావడం జరిగింది. త్వరలో మిగిలిన 42 మంది లబ్దిదారులకు కూడా రెండవ విడుత గొర్రెలు పంపిణీ పథకం అందుతుందని తెలియజేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి కేసిఆర్ ఒక లక్ష ఇరవై ఐదువేల నుండి ఒక లక్షా డెబ్బైఐదు వేలకు పెంచడం జరిగింది.దీనిలో లబ్దిదారుని వాటా 43,700 డిడి చెల్లించిన ప్రతి ఒక్కరికి లక్షా డెబ్బైఐదువేలు అందుతాయని ఇందులో ట్రాన్స్‌పోర్టు ఖర్చు 6500 మందులకు 500, ఇన్సూరెన్స్‌కు 5000 గొర్రెల దానాగా 3500, ఇతర ఖర్చులకు 150, ఇరవై గొర్రెల ఒక లక్షా 48వేలు మరియు ఒక గొర్రెపోతులకు 10వేలు మొత్తం ఒక లక్షా డెబ్బై ఐదువేలు అందిస్తున్నదని చైర్మన్ దూదిమెట్ల తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ, గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు వేల్పుల సింహాద్రి, వేల్పుల సురేష్, వేల్పుల రామయ్య, పెద్దగొల్ల వేల్పుల వెంకటయ్య, డాక్టర్‌రామ్‌రెడ్డి గ్రామ యాదవ, కురుమ సోదరులు పాల్గొన్నారు.

## నకిలీ రేషన్‌కార్డుల దందా



గుర్రంపోడ్, మార్చి 20, (ప్రభాతవార్త) : నకిలీ రేషన్ కార్డులు తయారు చేయించిన రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకొని వారిని శాశ్వతంగా తొలగించాలని బిసి యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై తగు విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డుల స్థానంలో రేషన్ డీలర్లు వారి స్వలాభం కోసం ధన లాభం కోసం ఎటువంటి ఉపయోగం లేని నకిలీ రేషన్‌కార్డులను ప్రింట్ చేసి లబ్దిదారులకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రంపోడ్ మండలంలో ఇంత తతంగం జరుగుతున్న తహశీల్దార్ నిమ్మకు నీరెత్తినట్టు విచారణ చేయకుండా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా కేవలం నకిలీ రేషన్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు మీడియా ముఖంగా ప్రకటించారు. అసలు నిందితులెవరో తెల్చకుండా చోద్యం చూస్తున్నారని ఇది సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం గుర్రంపోడ మండల అధ్యక్షులు పామనగుండ్ల లాలయ్య గౌడ్, నారోజు వెంకటాచారి, బైరు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విద్యుత్ సౌధ కార్యక్రమంను విజయవంతం చేయండి



నల్లగొండ అర్బన్, మార్చి 20, (ప్రభాతవార్త) : టిఎస్‌పిఈజెఏసి ఇచ్చిన ఛలో విద్యుత్ సౌద మార్చి 24న చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని ఈరోజు నల్లగొండ సర్కిల్ ఆఫీస్ నందు జెఎసి చైర్మన్ ఎన్. వెంకటయ్య, జెఎసి కన్వీనర్ ఏ. నాగిరెడ్డి, డిసౌంట్ జెఎసి వైస్ చైర్మన్ యం. సురేష్ కుమార్ సమక్షంలో భోజన విరామ సమయంలో లోవాల్ పోస్టర్లు రిలీజ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలని ఈపిఎఫ్ టూ జిపిఎఫ్ తో పాటు ఆర్టిజన్ సమస్యలు పరిష్కరించాలని , సింగిల్ మాస్టర్ స్కేల్ అమలు చేయాలని మరియు ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యోగులంతా ఐక్యతతో జెఎసికి సహకరిస్తూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి జిల్లా నాయకులు యం.డి బషీర్, మారం శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, వి. యాదగిరి, టి.శ్రీనివాస్, జి. వెంకటేశం, పి. రాంబాబు, పి. వెంకటేశ్వర్లు, ఆర్.బాలు, దీప్తి మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కేతేపల్లి, మార్చి 20, (ప్రభాతవార్త) :



కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన వల్లపు కవిత భర్త వల్లపు కనకయ్య అనారోగ్యంతో మరణించగా వల్లపు కవితకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సిఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 60వేలు ఇప్పియడం జరిగింది. ఇట్టి చెక్కును ఆమెకు అందజేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు బంటు మహేందర్, వల్లపు లింగస్వామి, రవి, గుండె రఘు పాల్గొనడం జరిగింది.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


యాచారం, మార్చి 20 (ప్రభాతవార్త)



అకాల వర్షం కారణంగా వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను, ఇండ్లు కూలిపోయిన భాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని మంథన్‌గౌరెల్లి ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్, మాజీ ఎంపిటిసి కరంటోతు తావు నాయక్, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు చందునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన పంట నష్టం అంచనా వేసి భాదిత రైతులను ఆదుకోవాలన్నారు. ఇంత నష్టం జరిగినా ప్రభుత్వం తూతూ మంత్రంగా 10 కిలోల బియ్యం అందించి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ప్రతి ఇంటికి లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలన్నారు. ఇళ్లు పూర్తిగా, పాక్షికంగా ధ్వంసమైన వారికి గృహలక్ష్మీ పథకం కింద పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వడగండ్ల దెబ్బకు గాయ పడిన వారికి ప్రభుత్వమే చికిత్స ఖర్చు భరించాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల యాదయ్య, పఠాన్ అఖిల్‌ఖాన్, బిచ్చు, నర్సింహ, రవి, హర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో నర్రె మల్లేష్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

యాచారం, మార్చి 20 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ మాజీ గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రె మల్లేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మల్లేష్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కర్నాటి రమేష్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అచ్చన దానయ్య, మల్లేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

చిట్యాల, మార్చి 20 (ప్రభాతవార్త)

ఆదివారం కురిసిన వడగండ్ల వానకు మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు పంటలు నష్టపోయారు. మండల వ్యవసాయాధికారి గిరిబాబు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో పంట పొలాలను సోమవారం పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు.

# - కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## ఉత్తమ్ కాంగ్రెస్‌ను వీడరు..

## టిపిసిసి అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త*

టిపిసిసి మాజీ అధ్యక్షులు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై గత కొన్నిరోజులుగా వస్తున్న ఆరోపణలలో నిజం లేదని ఉత్తమ్ పద్మావతి దంపతులు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటారని టిపిసిసి అధికార ప్రతినిధిఅల్లం ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. సోమవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తన్నీరుమల్లికార్జున్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్లం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్నిరోజులుగా ఉత్తమ్ పద్మావతి దంపతులపై కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లోకి వెళతారనే పుకార్లు షికార్లు చేస్తున్నాయని, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులే ఉత్తమ్ దంపతులపైకావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీ అత్యధిక



మెజార్టీతో గెలుసు_ందన్నారు. రానున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాముల శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల ముత్తయ్య, మేళ్లచెరువు ముక్కంటి, పోతనబోయిన రామ్మూర్తి,జక్కుల మల్లయ్య, ఎడవెల్లి వీరబాబు, రెడపంగు రాము, కందుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

## - కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్ మార్చి 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చ ంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయని హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు సైదిరెడ్డి అన్నారు.సోమవారం పట్ట ణంలోని దద్దనాలచెరువు కాలనీ 1వ వార్డునందు ఏర్పాటు చేసిన 2వ విడత కంటి వెలుగు శిబి రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటివెలుగు కార్యక్రమా న్నిసద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు కార్యక్రమంలోనే కండ్లను పరీక్షించి దృష్టిలోపం ఉన్నవారికి కళ్లజోళ్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఏమైనా కంటి సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన వైద్యం కూడాప్రభుత్వమే అందిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ



పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, వార్డ్‌కౌన్సిలర్ కొమ్ము శ్రీను, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ కార ్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రశ్నపత్రాలు లీకేజీ వ్యవహారంపై భారతీయ జనతాపార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రశ్నపత్రాలు లీక్ అవడం వలన పరీక్షలు రద్దయి నష్టపోయిన నిరుదో ్యగ యువతకు ఒక్కొక ్కరికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీకి కారకులైన ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, విదా ్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీపైహైకోర్ట్ సిట్టింగ్ జడ్జ ్జతో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. సిబిఐతో విచారణ జరిపించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో వెంకారెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో హుజూర్‌నగర్‌టౌన్ అధ్యక్షులు ముసుకుల చంద్రారెడ్డి, మండల అద్యక్షులు



కుందూరు కోటిరెడ్డి,దుండిగల ఎల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ధేనుమకొండ రామరాజు, గుండా గోపి, మంద వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, చిత్తలూరి సోమయ్య, కుర్ర గోపాల్, బానోత్ బాలునాయక్ తదితరులు పాల్గొనా ్నరు.

## వెంకట రామాపురంలో రూ.కోటి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి

*మేళ్ళచెరువు మార్చి 20 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో సోమవారం రూ.కోటి నిధులతో పుర వీధుల సిమెంట్ రోడ్ల పనులను, మురికి కాలువల నిర్మాణములను, నిర్మించిన వైకుంఠదామమును, నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రభవనమును,నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులను హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకట్రామాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా గొప్పగా అభివృద్ధి చేస్తానని, ఇక్కడ ప్రజలకు



కావలసిన సకల సౌకరా ్యలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, పవన్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సీఏం సహాయ నిధి పేదలకు గొప్ప వరంః

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 20ః*



సీఏం సహాయ నిది పేదలకు వరంలాంటిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన షేక్ గౌస్ బాబాకి మంజూరైన 31 వేల రూపలయ విలువల గల సీఎంఅర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఏం కేసీఅర్ లక్ష్యం అని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు సీఏం కేసీఅర్ అమలు చేస్తున్నారని సీఏం కేసీగర్‌కు అండగా ఉండాలని కెఓరారు. కార్యక్రమంలో మాజీ అనుముల మండల ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

*మేళ్ళచెరువు మార్చి 20 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ ఉత్స వ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతిఆరాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, గణపతిహోమం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, గుడిసేవలు, అన్న ప్రసాద వితరణ, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువులో భద్రపరిచిన టెన్త్ ప్రశ్నాపత్రాలు

*మేళ్ళచెరువు మార్చి 20 ప్రభాతవార్త*



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం టెన్_త పరీక్ష పత్రాలను రూట్ ఆఫీసర్ చక్రానాయక్ సారధ ్యంలో పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. స్థానికంగా కృషి పాఠశాల, శాంతి పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అభ్యాస్ పాఠశా ల, నాలుగు సెంటర్లకు చెందిన టెన్త్ ప్రశ్న పత్రాలను స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ కార ్య క్రమంలో సెంటర్ల ఛీఫ్ ఎగ్జామినేషన్ ఆఫీసర్లు నారపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, శ్రీమన్నారాయణ, పోలీసులు శ్రీను, నాగరాజు పాల్గొ న్నారు.

## వరిపంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

*అడవిదేవులపల్లి మార్చి 20 ప్రభాతవార్త*



ప్రస్తుత పరిస్థితుల్లో వరి రైతులు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారులు తెలిపారు. సోమవారం మండలపరిధిలోని కొత్త నందికొండ గ్రామపంచాయితీలో మండల వ్యవసాయాధికారి జి.అర్చన, ఏఈవో రావుల నరేష్‌తో కలిసి వరిపంట పొలాలను సందరి ్శంచి పరిశీలించారు. పరిశీలన అనం తరం వ్యవసాయాధికారి అర్చన మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం అగ్గితెగులు, సుడిదోమ ఉధృతి గమనించడం జరి గిందన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లాజోల్ 120 గ్రాములు ఎకరాకు దోమ నివారణకు ట్రైమీ ట్రోజన్ 120గ్రాములు ఎకరాకు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామినాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పేదల జీవితాలలో వెలుగు

## - ఎంపిపి బాలాజీనాయక్

*అడవిదేవులపల్లి మార్చి 20 ప్రభాతవార్త*

పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తుందని ఎంపిపి బాలాజీనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్త నందికొండ గ్రామ పంచాయితీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ సర్పంచ్ బాలునాయక్ కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజీనాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక ్కరికి కంటి పరీ క్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాలు ఇస్తున్నారని, ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచితం గా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజలకోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ పథకాలు కొనసాగుతునా ్నయన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ఉపేందర్, డా.నిపుణ్‌కుమార్, జిలకరకుంటతండా సర్పంచ్ కుర్ర పకీరా, ములకచర్ల సర్పంచ్ పెరుమాళ్ల శ్రీను, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్రా శ్రీను, గ్రామ ఉపసర్పంచ్ స్వామి, కొత్తూరు మాజీ సర్పంచ్ పకీరా, ఫీల్డ్ అసిస్టెంట్ రాములమ్మ, ఎంపిటిసి కాంతి కృష్ణకాంత్, యూత్ లీడర్ మధు, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు నాగమణి, నాగలక్ష్మి, ఝాన్సీ, పద్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నపత్రాల లీకేజీపై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

*దామరచర్ల మార్చి 20 ప్రభాతవార్త*

తెలంగాణ పబ్లిక్ సరీ ్వస్ కమీషన్ బోర్డులో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం దామరచర్ల మండలకేంద్రంలో నార్కట్‌పల్లి-అద్దంకిప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి డి.వీరన్ననాయక్‌మాట్లాడుతూ అవకతవకలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన ప్రతి అభ్యర్థికి రూ.1 లక్ష చెల్లించాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టాలని మేనిఫెస్టోలో ప్రకటించినట్లు రూ.3,016ల నిరుద్యోగభృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో అజయ్, రంగా, శివమణి, రాజు, అఖిల్, సురేష్ తదితరులున్నారు.

# మల్లు స్వరాజ్యం సేవలు మరువలేనివి

*చిట్యాల రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*

మండలంలోని వెలిమినేడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, తుమ్మల వీరారెడ్డిలతో కలిసి మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన అణగారిన వర్గాల కోసం సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డితో కలిసి పనిచేశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టి నిజాంను తరిమారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేడు బిజెపి వక్రీకరిస్తూ యువతను మతం పేరిట రెచ్చగొడుతుందన్నారు. సాయుధ పోరాట చరిత్రలో అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని, సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం



మహేష్, పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు, మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నర్సింహ, నాయకులు నాతి వెంకటరామయ్య, పాపిరెడ్డి, ఆర్గూరి శంభయ్య, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నర్సింహ, మామిడి రాములు, పోలగోని సత్తయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, ఆరూరి నర్సింహ, దుర్గయ్య, భిక్షం, నరసింహస్వామి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# సీపీఎం జనచైతన్య యాత్రను విజయవతం చేయాలి: రొండి శ్రీనివాస్

*మాడ్గులపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:*

బిజెపి మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేఖంగా ప్రజాసంక్షేమం మతసామరస్యం ప్రజస్వామ్యం సామాజికన్యాయం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుండి 29 వరకు చేపట్టనున్న జనచైతన్య యాత్రలను నిర్వహించడం జరుగుతుందని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కాల్వలపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రజస్వామ్యవాదులు, లౌకికవాదులు మేధావులు యాత్రలో భాగస్వాములు కావాలని సీపీఎం పార్టీపక్షాన కోరుతున్నామన్నారు. దేశంలో మోడీ అమిత్‌షా నేతృత్వంలో కారో ్పరేట్ కంపెనీలకు లక్షల కోట్ల దేశసంపదను కట్టబెడుతూ ప్రజలపై పన్నుల భారాలను మోపుతూ ప్రజలను పేదలుగా చేశారన్నారు. దేశమంటే అంబాని ఆదానిల సొత్తుగా మార్చి వంటనూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజీల్‌తో సహా అన్ని సరుకుల ధరలు మూడు రెట్లు పెంచారన్నారు. 2014లో 410రూపాయలు ఉన్న గ్యాస్ ధర నేడు 1150లకు పెరిగిందన్నారు. దేశ




వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య విలయాతాండన చేస్తుండగా మతం పేరుతో దేశంలో చిచ్చు పెట్టి పాలకులపై ఈడి, సిబిఐ దాడులు జరుపుతున ్న పరిస్థితి ఉందన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి చేపట్టిన జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, నాగమణి, మల్లారెడ్డి, చారి, బిక్షం, లింగరాజు, సైదమ్మ, అనూష, లక్ష్మి తదితరులు

# నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

*నేరేడుచర్లటౌన్ మార్చి 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని చేపట్టిన దీక్ష సోమవారం 22వ రోజుకు చేరగా స్థానిక ప్రధాన కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు రా ్యలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, తాళ్లూరి రంగయ్య, లక్ష్మయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 20 ప్రభాతవార్త*

ఈ నెల 21 నుండి మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామంలో ప్రారంభించనున్న కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. సోమవారం గ్రంథాలయ ఆవరణలో కంటి వెలుగు ఏర్పాట్లను ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డిలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన గ్రామ ప్రజలంతా కంటి వెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్త మంగ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*చిట్యాల రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*

మండలంలో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో వడగండ్ల వానకు రైతు దొంతరబోయిన శేఖర్‌కు చెందిన నిమ్మతోటలోని నిమ్మకాయలన్నీ రాలిపోవడంతో ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల భీమా పథకాన్ని గాలికి వదిలేశాయని, ఎనిమిదేళ్లుగా రైతులు పంటలు నష్టపోతున్నా ఒక్కపైసా కూడా అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మండలంలో 570 ఎకరాల్లో పంట నష్టం

*చిట్యాల రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం కురిసిన అకాల వర్షం, వడగండ్లతో 570 ఎకరాల్లోని వరి పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. మండలంలోని వెలిమినేడులో 200 ఎకరాలు, పెద్దకాపర్తిలో 150 ఎకరాలు, సుంకెనపల్లిలో 120 ఎకరాలు, గుండ్రాంపల్లిలో 100 ఎకరాల్లో వరి పంటకు తీవ్ర నష్టం వచ్చింది. ఈ వర్షానికి తోడుగా వడగండ్లు పడడంతో పంట పొలాల్లోని వరి గింజలు నేలరాలాయి. సోమవారం నష్టపోయిన పంటలను మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు పరిశీలించారు. పంట నష్టం వివరాలను ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవో కృష్ణకుమారి, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, సుంకెనపల్లి ఎంపిటిసి మర్రి వెంకటేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు పాల్గొన్నారు.



# పేపర్ లికేజిపై సిబిఐతో విచారణ చేయించాలి: బిజెపి

మిర్యాలగూడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త

పేపర్ లికేజిపై సిబిఐతో విచారణ చేయించాలని రాష్ట్ర బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం టిఎస్‌పిఎసి లికేజిని నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఎంతో కష్టపడి చదివిన విద్యకు అర్థం లేకుండా పేపర్ లికేజి చేసి ప్రభుత్వం సొల్లు ముచ్చట చెప్పి అసలైన నిందితులను తప్పించాలనే ఆలోచనతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షకార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి , చిలుకూరి శ్యామ్, బంటు గిరి, సత్య ప్రసాద్, బంటు సైదులు, కొండేటి సరిత, సీతారాంరెడ్డి,




మదన్‌మోహన్, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌సింగ్, అభి, జానకిరాంరెడ్డి , చిర్ర సాంమూర్తి, పులి విద్యాసాగర్, కొప్పుల బిక్షం తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మలి ఉద్యమ కారుడు

## విద్యార్థినేత రాజు ఆకస్మిక మృతి: పలువురు సంతాపం

## -కొత్తగూడెంలో అలుముకున్న విషాదఛాయలు

మిర్యాలగూడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, అకిలభారత విద్యార్థి పరిషత్(ఎబివిపి) జాతీయ నాయకుడు, జాతీయ ఎస్‌సి,ఎస్‌టి, దివ్యాంగుల విద్యా నియంత్రణ కమిటి సభ్యులు డాక్టర్ కడియం రాజు(45) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తన స్వగ్రామంలో సోమవారం రాత్రి గుండెపోటుకు గురైన రాజును చికిత్స నిమిత్తం పట్టణంలోని ఒక ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన రాజు విద్యార్థి సమస్యలపై ఎనలేని పోరాటం చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో మలిదశ ఉద్యమంలో విద్యార్థులను క్రియాశీలకంగా పాల్గొనేలా చేయడంతో పాటు సాధారణ కార్యకర్త నుండి జాతీయ విద్యార్థి నేతగా ఎదిగిన రాజు అందరి ఆత్మీయుడుగా మంచి పేరుపొందాడు. చదువును కొనసాగిస్తూనే విద్యార్థి సమస్యలపై అవిశ్రాంత పోరాటం చేస్తూ దేశభక్తి, జాతీయ భావాలు






కలిగిన వ్యక్తిగా ఉన్న తాను చరిత్ర విభాగంలో ఎంఫిల్, పిహెచ్‌డి పూర్తి చేసిన యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందాడు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అయన 108రోజులు జైలు జీతం గడిపాడన్నారు. ఎబివిపిలో వివిధ పదవులో బాధ్యతలు చేపట్టి తెలంగాణ రణభేరిలో ఆత్మహత్యలు వద్దు-బతికుండి తెలంగాణను సాధించుకుందాం లక్ష్యంతో సుష్మాస్వరాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొని రణభేరి సభకు భారీగా జనాని తరలించి తెలంగాణ అవశ్యకతను తెలియజేయడంలో ప్రముఖపాత్ర పోషించారు. మాజీ ఎంఎల్‌సి ఎన్.రాంచందర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగడి మనోహర్‌రెడ్డి, సేరాల శేఖర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గుంత లక్ష్మణ్‌జి, బాపురెడ్డి, కట్ల సుధాకర్, మురళీ, మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, సాధినేని శ్రీనివాస్‌రావు, పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, సత్యప్రసాద్, దొండపాటి వెంకట్‌రెడ్డి, ఎడ్ల రమేష్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు ప్రముఖులు ఎబివిపి రాజు మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అయన మృతిలో కొత్తగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరిలో కలగొలుపుగా తిరిగే రాజు ఇక లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేని ప్రజలు కన్నీటిపర్యంతమయ్యారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

వేములపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సల్కునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అంకెపాక రాజు అన్నారు. సోమవారం వేములపల్లి మండలం సల్కునూరు ఎంపిపిఎస్ స్కూల్‌లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన వ్యాపారవేత్త బాను ప్రతాప్‌రెడ్డి రూ.15వేల విలువగల విద్యార్థులకు అవసరమైన అన్నం ప్లేట్లు వాటర్ గ్లాసులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అంకెపాక శిరీష, హెచ్ఎం నగేష్‌నాయక్, స్కూల్ టీచర్ గున్‌రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ కేసు నమోదు

### -మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్

మాడ్గులపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రేషన్ బియ్యాన్ని సేకరించి నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి అక్రమంగా 80బస్తాల్లో నిల్వ ఉంచిన 40క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి నిందితునిపై కేసు నమోదు చేసినట్లు మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు. కన్నెకల్ గ్రామానికి చెందిన నల్లా రాజేష్ రేషన్ బియ్యం సేకరించి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్రమంగా బియ్యం నిల్వ ఉంచిన ఇంటిపై దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు నల్లా రాజేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కైగూరి నరేష్ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యం రవాణాతో పాటు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడినట్లయితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం లబ్దిదారులుచేసుకోవాలి: కమిషనర్

మిర్యాలగూడ అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో అందిస్తున్న కార్పొరేషన్ రుణాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ అన్నారు. 2022-23 అర్థిక సంవత్సరానికి నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి కొరకు మైనార్టీ, ఎస్‌టి, వికలాంగుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలకు లబ్దిదారులను సోమవారం ఎంపిక చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ బ్యాంకర్లు ఇచ్చిన రుణాలు సకాలంలో చెల్లించి తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య, సిఒలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిఆర్‌పి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సిసి డ్రైనేజి పనులు ప్రారంభం

త్రిపురారం, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో రూ.6లక్షల మండల పరిషత్ అభివృద్ది నిధులతో నిర్మిస్తున్న సిసి డ్రైనేజీ పనులను సోమవారం ఎంపిపి అనుముల పాండమ్మ, స్థానిక సర్పంచ్ నామా రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామాలాభివృద్దికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి భారతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు మైలారుశెట్టి సైదయ్య, కొనకంచి లక్ష్మయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ నూనె చెన్నాలు, చిన్న వీరయ్య, చిన్న బిక్షం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పేపర్ లికేజిపై సిబిఐతో విచారణ చేయించాలి: బిజెపి

మిర్యాలగూడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త

పేపర్ లికేజిపై సిబిఐతో విచారణ చేయించాలని రాష్ట్ర బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం టిఎస్‌పిఎసి లికేజిని నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఎంతో కష్టపడి చదివిన విద్యకు అర్థం లేకుండా పేపర్ లికేజి చేసి ప్రభుత్వం సొల్లు ముచ్చట చెప్పి అసలైన నిందితులను తప్పించాలనే ఆలోచనతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షకార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి , చిలుకూరి శ్యామ్, బంటు గిరి, సత్య ప్రసాద్, బంటు సైదులు, కొండేటి సరిత, సీతారాంరెడ్డి, మదన్‌మోహన్, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌సింగ్, అభి, జానకిరాంరెడ్డి , చిర్ర సాంమూర్తి, పులి విద్యాసాగర్, కొప్పుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలి

## -సిఎల్‌పి మాజీ నేత జానారెడ్డి

*మిర్యాలగూడ క్రైం, మార్చి 20 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా పార్టీ అదేశాలను పాటిస్తూ ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ పిసిసి. డిసిసి అదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాల్సిన బాధ్యత ఉందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఇటీవల వచ్చిన అభిప్రాయబేదాలు రాకుండా సీనియర్లందరు కలిసి సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి సమావేశంలో విమర్శలు, అరోపణల నడుమ డిసిసి అధ్యక్షులు ఇద్దరిపై చర్యలు, నోటీసులు జారీ చేసిన విషయాన్ని అయన గుర్తు చేస్తూ వారందరిని సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26 నుండి నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం అమనగల్లులో జోడోయాత్రను శ్రీకారం చుట్టనున్నట్లు జానారెడ్డి ప్రకటించారు. జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# దివీస్ యాజమాన్యం తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బంగారిగడ్డలోని ఎంపియుపి పాఠశాలలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించగా డా॥శశికాంత్, డా॥కస్తూరి సౌజన్యలు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా దివీస్ యాజమాన్యం పాఠశాల యాజమాన్యం రూ.10.70 లక్షల విలువచేసే ఉచిత నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్స్, హార్లిక్స్, షూజ్, సాక్స్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని రానున్న పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ప్రధానోపాధ్యాయులు మారయ్య, దివీస్ అధికారులు వెంకటేశ్వర్లు, సాయికృష్ణ తదితరులున్నారు.

# గోపి ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*



అమరుల ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదిర్శ బండారు నర్సింహాలు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు తిరందాసు గోపి ఐదో వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతకింది పాండు, ఎండి.పాషా, బోయ యాదయ్య, గువ్వల చంద్రయ్య, నీల సైదులు, సాతిరి మనోజ్‌కుమార్, దాసరి ప్రకాష్, యాట ముత్యాలు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల కింద రైతులును ఆదుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 20 ప్రభాతవార్త*



ప్రకృతి వైపరిత్యాల వల్ల ఏర్పడిన అతివృత్తి, అనావృష్టిల కాలరణంగా దెబ్బతిన్న రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని తలంగాణ కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు ఏపూరి సతీష్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగళ్ల వర్షంకు వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటిని సోమవారం ఆయన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రూ.లక్షల అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికి అందివచ్చే సమయంలో అతివృత్తి మూలంగా దెబ్బతిన్నాయన్నారు. మండలంలోని తుంబావితండా, యనగంటితండా, వెంకంబావితండా, గంగమూలతండాతో పాటు అనేక గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలు పొట్టకు వచ్చిన సమయంలో కురిసిన వడగల్ల వర్షంతో తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

# బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గోరుకంటి బాలచందర్, సంకూరి నాగరాజు, ఎరుకలి విజయలక్ష్మి పాండురంగంగౌడ్, సర్పంచు బొర్ర సంతోష రమేష్, ప్రేమలత సుభాష్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ బండారి రాందాసు, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కోట్ల పెంటేష్, ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, గుడి డైరెక్టర్ జెట్టోజి నాగరాజు, బండ అశోక్, చినాల వెంటకేశం, ఎరుకల నాగరాజు జ్యోతిగౌడ్, ఎరుకల సత్యనారాయణ, రంగోళ్ల మంజుల జంగయ్య, రొంపి మాధవి, సత్యనారాయణ, బొర్ర గండయ్య, రంగోళ్లో సత్యనారాయణ, గంగదారి శంకరయ్య, ఐలేష్, రొంపి ఆనంద్, కుకుట్లపల్లి రమేష్, నాశబోయిన కమలాకర్, గాడి భాస్కర్, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# నిర్ధేశిత లక్ష్యాలకు చేరుకోవాలి

*త్రిపురారం, మార్చి 20 ప్రభాతవార్త*

స్వయం సహాయక సంఘాల అర్థికాభివృద్ధితో పాటు స్వయం ఉపాధి కొరకు నిర్ధేశించిన బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి నూరుశాతం రుణ లక్ష్యాలకు చేరుకోవాలని ఎపిఎం సరిపల్లి అశోక్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ మండలంలోని 54 గ్రామ సంఘాల్లోని 1088 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి రుణాలు అందజేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 698 స్వయం సహాయక సంఘాలకు రూ.40.5కోట్ల రుణం అందించినట్లు, అదే విధంగా 6.85కోట్ల స్త్రీనిధి రుణలక్ష్యంలో భాగంగా 4.65కోట్లు అందించినట్లు తెలిపారు. స్త్రీనిధి రుణాలు పొందిన వారు సకాలంలో చెల్లించాలన్నారు. బ్యాంక్ లింకేజి రుణాలు పొంది క్రమం తప్పకుండా చెల్లింపులు జరిపితే వడ్డీలేని రుణం కింద అర్థిక సహాయం పొందవచ్చనన్నారు. అయన వెంట సిసిలు దేవ్‌సింగ్, మురళీ, హేమానాయక్‌లున్నారు.

# పేపర్ లికేజిపై సిబిఐతో విచారణ చేయించాలి: బిజెపి

*మిర్యాలగూడ రూరల్, మార్చి 20 ప్రభాతవార్త*




పేపర్ లికేజిపై సిబిఐతో విచారణ చేయించాలని రాష్ట్ర బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం టిఎస్‌పిఎసి లికేజిని నిరసిస్తూ బిజెపి పార్టీ అధ్వర్యంలో అర్డీఓ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఎంతో కష్టపడి చదివిన విద్యకు అర్థం లేకుండా పేపర్ లికేజి చేసి ప్రభుత్వం సొల్లు ముచ్చట చెప్పి అసలైన నిందితులను తప్పించాలనే అలోచనతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షకార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి, చిలుకూరి శ్యామ్, బంటు గిరి, సత్య ప్రసాద్, బంటు సైదులు, కొండేటి సరిత, సీతారాంరెడ్డి, మదన్‌మోహన్, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌సింగ్, అభి, జానకిరాంరెడ్డి, చిర్ర సాంమూర్తి, పులి విద్యాసాగర్, కొప్పుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*పెద్దఅడిశర్లపల్లి,మార్చి20,ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలై ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై అంగడిపేట స్టేజీ ఎస్ఆర్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం నాడు చోటు చేసుకుంది,గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని అంగడిపేట గ్రామపంచాయతిలోని భారత్‌పురం గ్రామాన్నికి చెందిన చాట్లాపర్తి రాంరెడ్డి 65సం,బైక్‌పై వెళ్లుతుండగా ప్రమాదావశాత్తు ఎస్ఆర్ పెట్రోల్ బంక్ వద్ద బస్సు, బైక్‌ను ఢీకోనడంతో బైక్‌పైన ఉన్న రాంరెడ్డి తలకు బలంగా తాకడంతో అక్కడిక్కడే మృతి చెందాడు,స్థానికులు పోలీసులకు సమాచారం తెలపడంతో వెంటనే వారు సంఘటన స్థలాన్నికి చోరుకొని పరిశీలించడం జరిగింది,మృతున్ని బందువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

# సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో అన్నదానం

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం పెద్దకొండూరులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో వృద్దులకు కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో కానూరి రాంబాబు-శోభల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అనాధలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంబించారు. వృద్దులకు అన్నదానం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలి

*బీబీనగర్, మార్చి 20 (ప్రభాతవార్త)*

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. జమీలాపేట, బట్టుగూడెం గ్రామాల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన పాఠశాలలను సోమవారం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో బోధన విధానం కూడా ఆంగ్ల మాధ్యమంలో ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడం కోసం అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. తరగతి దగిలో బోర్డుపై ఎ ప్లస్ బి హోల్ స్క్వేయర్ ఫార్ములాను వ్రాసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎంపిటిసిల



ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, సింగిల్‌విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, ఎంపిటిసిలు యర్కల విజయలక్ష్మీ పాండురంగంగౌడ్, సర్పంచు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు తదితరులున్నారు.

# లంచం అడుగుతున్న బుక్ కీపర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 20 (ప్రభాతవార్త)*

సంస్థాన్‌నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంకు చెందిన సమభావన సంఘాల బుక్ కీపర్‌గా పనిచేస్తున్న ఎం.అరుణ లోను ఇప్పించే క్రమంలో రూ.లక్షకు రూ.వెయ్యి చొప్పున మహిళా సంఘాల సభ్యుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తుందని, డబ్బులు ఇవ్వకుంటే లోన్లు ఇప్పించడం లేదని, అలా కాకుంటే మహిళా సంఘాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతుందని ఆ గ్రామానికి చెందిన దాసరి భానుమతి జిల్లా కలెక్టర్‌కు సోమవారం విన్నవించారు. ఇలా గ్రామంలో ఉన్న ప్రతి మహిళా సంఘం నుంచి డబ్బులు వసూళ్లు చేస్తుందని తగు చర్యలు తీసుకుని మహిళా సంఘాల సభ్యులకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*బీబీనగర్, మార్చి 20 (ప్రభాతవార్త)*



గ్రామీణ ప్రాంతాల అభివృద్ది పర్యదమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మక్త అనంతారం, రుద్రవెల్లి, రాఘవాపురం, రహీంఖాన్‌గూడ, పెద్దపలుగు తండా గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించి సిడిపి నిధుల రూ.70 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. అదే విధంగా కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులను ఆయా కుటుంబాలకు వారు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు తదితరులున్నారు.

# నీటి సంపులోపడి మృతి చెందిన బాలుడు

*రామన్నపేట, మార్చి20 (ప్రభాతవార్త)*



ఆడకుంటూ వెళ్ళి నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. బాధిత కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కందుల నిహాల్ (16నెలలు) ఇంటి సమీపంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న నీటి సంపులో పడగా బాలుని కోసం వెతుకుతున్న కుటుంబసభ్యులకు నీటిసంపులోకి చూడటంతో అప్పటికే బాలుడు మృతిచెంది నీటిమీద తేలియాడుతూ కనిపించాడు. వెంటనే స్థానిక ప్రభుత ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# యువగళం పాదయాత్రలో పాల్గొన్న టిడిపి నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 (ప్రభాతవార్త)*



ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో హుజూర్‌నగర్ టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ అలీ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తెలంగాణలో తిరిగి పార్టీకి పూర్వవైభవం తీసుకు వచ్చేలా కష్ట పడాలని, యువతకు పెద్దపీట వేసి సహకరిస్తానని పేర్కొన్నారన్నారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ పార్లమెంట్ పరిధిలో గల పార్టీ సమస్యల పట్ల మాట్లాడటం జరిగిందన్నారు.

# కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలని కమీషనర్‌కు వినతిపత్రం

*నాగార్జునసాగర్, మార్చి 20 (ప్రభాతవార్త):*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డికి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఈ ట్రైవు కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో కాలనీలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నారు. అందులో భాగంగా ఈట్రైవులోని వారి కూడా రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించారన్నారు.

# ఘనంగా తానునాయక్ వర్ధంతి వేడుకలు

*మఠంపల్లి మార్చి 20 (ప్రభాతవార్త)*



భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, గిరిజన బిడ్డ కామ్రేడ్ తానునాయక్ 73వ వర్ధంతి వేడుకలను సోమవారం మండలకేంద్రంలోనిపార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం సూర్యపేట జిల్లా అధ్యక్షుడు ధారావత్ బాలునాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడుభుక్యా పాండునాయక్, ఎం.స్వామినాయక్, సురేష్‌నాయక్, శ్రీనునాయక్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీవర్కర్ఆత్మహత్యాయత్నం

## వార్డుమెంబర్ వేధింపులే కారణం

*చండూరు,20మార్చి,(ప్రభాతవార్త):*



వార్డు మెంబర్ వేధింపులు తట్టుకోలేక గ్రామపంచాయతీ వర్కర్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కస్తాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మరబోయిన పుష్పలత 2016నుండి గ్రామ పంచాయితీ వర్కర్‌గా పనిచేస్తుంది.అదే గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు జోగు వెంకన్న తన విధులకు ఆటంకం కలిగిస్తూ తనను వెంబడిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు.గ్రామ పంచాయితి పాలకవర్గ సమావేశంలో మళ్లీ తనను దుర్భాషలాడటంతో మనోవేదనకు గురై గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆమె ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. కాగా వార్డు సభ్యునిపై తగు విచారణ జరిపి అనర్హుడుగా ప్రకటించి చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితి అనుబంధ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ,పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు మండల అధ్యక్షులు మోగదాల వెంకటేశంగౌడ్, కట్ట రామకృష్ణ, గుండమల్ల శ్రీనివాస్, మాజి ఎంపిటిసి గుండమల్ల వెంకటేశం, చాడ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడపాలి

*నేరేడుచర్లరూరల్ మార్చి 20 (ప్రభాతవార్త)*

నేరేడుచర్ల, పాలకీడు మండలాలలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.గతంలో మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల మీదుగా జాన్‌పహాడ్ దర్గాకు ఆర్టీసి బస్సులు నడిపేవారు. గుండెబోయినగూడెం, మహంకాళిగూడెం, పెంచికల్‌దిన్న, మేడారం తదితర గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపేవారు. ఆటోల ప్రాబల్యం పెరగడంతో ఆర్టీసివారు తమ బస్సులను ఉపసంహరించుకున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. తిరిగి మిర్యాలగూడ, కోదాడ ఆర్టీసీ డిపోలవారు బస్సులను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభం

*మఠంపల్లి మార్చి 20 (ప్రభాతవార్త)*



మండలంలోని చౌటపల్లిలో ఎన్ఆర్‌జిఎస్ నిధులతో మంజూరైన పలు సిసి రోడ్డు పనులకు చౌటపల్లి సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అనేక నిధులు కేటాయించి పనులు చేయడం జరిగిందని ఆమె అన్నారు. పేద ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరు పార్టీకి అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెపంగు సైదాకుమారి, ఉపసర్పంచ్ మల్లు ఆదిలక్ష్మి, కార్యదర్శి కవిత, మాజీ సర్పంచ్ ఇరిగెల సీతారాంరెడ్డి, వీరంరెడ్డి వీరారెడ్డి, మద్ది హుస్సేన్‌రెడ్డి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న విద్యుత్ తీగలు పొంచి ఉన్న ప్రమాదం

## పట్టించుకోని అధికారులు

దేవరకొండ,20మార్చి,ప్రభాతవార్త:

రైతుల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ మోటార్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తుండగా ట్రాన్స్ కో అధికారులు మాత్రం విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విద్యుత్ పోల్స్,తీగలు లాగే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గాలి,వర్షాలు వచ్చినప్పుడు విద్యుత్ పోల్స్ ఒరిగి తీగలు కిందికి జారడంతో పొలాల్లో పనిచేస్తున్న రైతులు, కూలీలకే కాకుండా పశువులకు సైతం ప్రమాదకరంగా మారుతున్నాయి.పరిస్థితిని సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ పంటపొలాల వద్ద విద్యుత్ తీగలు వేలాడుతున్నా విద్యుత్ అధికారులు పట్టిoచుకోవడంలేదు.విద్యుత్ బిల్లులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ తీగలను సరిచేయడంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదు.మండల పరిధిలోని కాచారం గ్రామంలో పంట పొలాలలో విద్యుత్వైర్లు వేలాడుతూ చేతికి తగిలేలా ఉన్నాయి.నిత్యం రైతులు పంటపొలాలకు వెళ్లే మార్గంలో అదే పరిస్థితి.వేలాడే విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ప్రజలతో పాటు మూగజీవాలకూ ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదాలు జరిగిన తరువాత అయ్యో అంటూ చింతించడంకంటే సంబందిత అధికారుల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు. గాలివాకు విద్యుత్ వైర్లు తెగిపడి మూగజీవాలు మృతి చెందిన సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి.రైతులు తమ వ్యవసాయ పనులు చేసుకోవాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని జంకుతున్నారు.అంతేకాకుండా మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ ట్రాన్స్పార్మర్లు ప్రమాదకరంగా , తక్కువ ఎత్తులో చెయ్యి ఎత్తితే తగిలేలా చుట్టూ ఎలాంటి రక్షణ లేకుండా నిర్మించారు.పలుచోట్ల విద్యుత్ వైర్లు కిందికి వేలాడటంతో పంటలుకూడా వేయడంలేదు.దీంతో పంటలులేక రాబడి లేక కుంటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని రైతులు ఆవేధన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్లకు కంచె ఏర్పాటుచేయాలని ,వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని రైతులు,ప్రజలు కోరుతున్నారు.



విద్యుత్ తీగలు సరిచేయాలి

...అంబోజు రామ చిన్నయ్య (రైతు కాచారం)ఫోటో:1

వ్యవసాయ పంటపొలాల్లో నిలబడితే తాకేలా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి.వేలాడే తీగలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎటువంటి సాగు చేయలేకపోతున్నాం.చేతికి తాకుతున్న విద్యుత్తీగల ప్రాంతానికి వెళ్లాలంటే భయంగా ఉంది.పక్కనే కంచె ఏర్పాటు చేయని ట్రాన్స్ఫారం ఉండటంతో అక్కడికి వెళ్లాలంటే ఏ సమయంలో ఏ జరుగుతుందోనని భయంగా ఉంది.

### విద్యుత్ తీగలు సరిచేయడంలేదు

నిరసనమెట్ల సుందరయ్య రైతు

నెలనెల విద్యుత్ బిల్లులను వసూలు చేయడంపై అధికారులు చూపుతున్న శ్రద్ధ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయడంలో లేదు. విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలి

### విద్యుత్ వైర్లు సరిచేయండి సారూ...

ముదిగొండ ప్రభాకర్ రైతు

విద్యుత్ వైర్లు చెయ్యి ఎత్తితే తగిలే విదంగా ఉన్నాయి.ఇదేమార్గంలో రైతులం నిత్యం ఉదయం ,సాయంత్రం పంట పొలాలకు వెళుతున్నాం. విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయి.గాలి వానలకు వైర్లు తెగి ఏ సమయంలో నైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి.ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లను సరిచేయండి సార్లూ.

# పంచాంగాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

దేవరకొండ,20మార్చి,ప్రభాతవార్త:



బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండలంలో పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ పురోహితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని , అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాల ధూప , ధీప నైవేధ్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి 6వేల రూపాయలు చొప్పున గౌరవవేతనం చెల్లించి ఆదుకుంటుందని అన్నారు.కార్యక్రమంలో మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్యాదవ్, బాస్కర్ శర్మ, వైద్యుల కృష్ణమూర్తిశర్మ, అజయ్శర్మ, చంద్రశేఖర్ శర్మ, కుర్మేటి వంశికృష్ణ శర్మ, శ్రీనివాస్శర్మ, గిరిధర్,వెంకటేశ్వర్లు, గణేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్కు లేఖ పంపిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1, వివిధ ఉద్యోగాలకు సంబంధించిన పేపర్ లీకేజీ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టి రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాజాపేట మండల కేంద్రం నుండి లేఖలు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు వస్తాయని నాడు రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నిరుద్యోగులు రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యోగాల కోసం ఉద్యమించిన నిరుద్యోగుల బ్రతుకులు నేడు అగమ్య



గోచరంగా మారాయన్నారు. టీఎస్పీఎస్సీ బోర్డులో రాజకీయ జోక్యం నిరోధించి నియామక బోర్డును ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున, కోయ అమరనాథ్, పిండికూర వెంకటేష్, మోటె కుమార్, కోయ బాబు, దొబ్బల గణేష్, చెరుకు కరుణాకర్, గౌటె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలి

పెద్దవూర, మార్చి 20 ప్రభాతవార్త:



రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం, హిందూ సోదరులతో పెద్దవూర పీఎస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సీఐ నాగరాజు, పెద్దవూర ఎస్ఐ పరమేష్, సిబ్బంది, ముస్లీం సోదరులు, పెద్దవూర సర్పంచ్ లింగయ్య, చింతపల్లి గ్రామం నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మరణించిన గొర్రెలు, బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం ధాతరపల్లి గ్రామం మైలర్ గడ్డ తండాకు చెందిన ధీరత్ నర్సింహకు చెందిన 25 గొర్రెలు కుక్కల దాడిలో మరణించగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సోమవారం అతడిని పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన గొర్రెలను సందర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కుక్కల దాడిలో మరణించడం బాధాకరమని అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి సహాయం అందిస్తామన్నారు. విరతోపాటు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# గ్రామ సమాగ్రాభివృద్ధికి కృషి -సర్పంచ్ గుంటి మధుసూదన్రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జాలాలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామసభతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామసభలో పలు సమస్యలు చర్చించి అభివృద్ధి పనుల నివేదికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింలు, పంచాయతీ కార్యదర్శి ఉమేష్, వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి ఆలయ ఒకరోజు ఆదాయం రూ.26లక్షలు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి క్షేత్రంలో సోమవారం శ్రీ స్వామివారికి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. అనేకమంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. దాదాపు 50 మంది పుణ్య దంపతులు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఐఈఆర్టి సంధ్యారాణి మాడిశెట్టి నరేష్ దంపతులు వివాహ దినోత్సవ సందర్భంగా మొక్కు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనేకమంది భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారి ఆలయానికి వివిధ కైంకర్యాల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.26 లక్షల ఒక వెయ్యి 778 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# రామలింగేశ్వర దేవాదాయ అభివృద్ధికి కృషి -కంచర్ల



**మోత్కూరు, ప్రభాతవార్త :** తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో మోత్కూరు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, వద్మ దంపతులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. ఇప్పటికే ఎమ్మెల్యే గాదరి కిషోర్ సహకారంలో గుడి చుట్టూ ప్రభుత్వ భూమిని గుర్తించి ఫెన్సింగ్ పెట్టించామని, చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేయించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఎండోమెంట్‌లోకి రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మార్చుటకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు. గతంలో జరగని రీతిలో ఈ సంవత్సరం అగ్నిగుండాలు, జాతర నిర్వహించిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రుగౌడ్, కమిటీ సభ్యులను అభినందించారు. ముందుగా ఆయిల్‌ఫెడ్ చైర్మన్‌ను దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కో.ఆర్డినేటర్ కొండ సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు కారుపోతుల వెంకన్న, కోలా శ్రీనివాస్, మొరిగాల రాజయ్య, సూదగాని క్రిష్టయ్య, బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి, ఉయ్యాల అంజయ్య, మర్రి ఆనందం, పట్టూరి అంజయ్య, పాండు, కో.ఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ, మహిళా విభాగం నాయకురాళ్ళు దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు స్వామినాయుడు, పురుగుల మల్లయ్య, పల్లెర్ల వెంకన్న, రాజేష్, బుర్ర యాదయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ కార్మిక నాయకుడు కామ్రేడ్ తిరందాస్ గోపి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



తిరందాసు 6వ వర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ముందుగా తిరందాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ రాములు మాట్లాడుతూ .. గోపి నిస్వార్థ, నిజాయితీ గల కార్మిక ఉద్యమ నాయకుడని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని కార్మికులంతా ఐక్యమత్యంతో ఉద్యమాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ.టీ.యూ జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ళ నరసింహా, మండల కన్వీనర్ సామా శ్రీనివాస్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి నర్సింహా, సహాయ కార్యదర్శి చామకూర వెంకటేశం, కర్నాటి రవి, భీమవరం శ్రీను, దాసరి నరసింహా, కుంచల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన**



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం తహసిల్దార్ జయమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలంగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .. రెండు రోజులు పాటు కురుస్తున్న భారీ వడగండ్ల వర్షానికి భారీగా నష్టపోయిన వరి, మామిడి, కూరగాయల రైతులను ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయం అందించాలని, అధికారం కోసం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని నేటి వరకు చేయకపోగా, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారిని కలిసి మనోధైర్యం నింపకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు క్షేత్ర పరిశీలన చేసి రైతులను నష్టపరిహారం చెల్లించాలని, లేని యెడల రైతులతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నగేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ ఎమ్మెల్యే డైరెక్టర్ తుమ్మల నర్సిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాషబోయిన పాపయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, అంజయ్య, మల్లారెడనఇడ, బొంత అంజయ్య, దామోదర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, లింగారెడ్డి, సత్తిరెడ్డి, సత్తయ్య, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, అబ్బసాయిలు, యాదగిరి, మేకల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, మురళి, జగన్, కృష్ణ, సుభాష్, గుండెగాని కిరణ్, రాజు, పవన్, మహేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి -బీజేపీ


**ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :**



ఇటీవల ఈదురు గాలులతో కూడిన భారీ వడగండ్ల వర్షం కారణంగా మండలంలో పలు గ్రామాలలో వరిచేలు, కూరగాయలు, మామిడి తోటల్లో తీవ్ర నష్టం జరిగిందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో పంట చెలను పరిశీలించారు. గ్రామాలలో నష్టం వాటిల్లిన పంటలను గుర్తించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, చెల్లించే నష్ట పరిహారంలో జాప్యం లేకుండా త్వరలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రామకృష్ణారెడ్డి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన జినుకల నరేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.28వేల చెక్కును రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సోమవారం లబ్ధిదారుడి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో ఒకటైన ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని, ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోంమల్లు, కో.ఆప్షన్ ఎంపీటీసీ సాజిద్‌పాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, మండల మైనార్టీ అధ్యక్షుడు అశ్రఫ్‌జాని, రైతు బంధు సమితి గ్రామ కో.ఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, వార్డుమెంబర్ గనగాని యాదగిరి, సీనియర్ నాయకులు ఎలుగు సోమయ్య, గుండు యాదయ్య, కట్కూరి అంజిరెడ్డి, ఎలుగు గంగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ అంత్యోదయ అంశంపై ప్రత్యేక గ్రామసభ

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామపంచాయతీ ఆవరణలో మిషన్ అంత్యోదయ అంశంపై ప్రత్యేక గ్రామసభను సోమవారం నిర్వహించారు. గ్రామ అధికారుల నుంచి పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించి మిషన్ అంత్యోదయ యాప్‌లో పొందుపరచడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించినటువంటి సమాచారాన్ని గ్రామసభ ద్వారా ఆమోదపరిచి పొందుపరచడం జరిగింది. 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 2021-22 గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి వివరాలను సమాచారాన్ని పొందుపరచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి తగుటం శ్రీనివాస్, ఏఈఓ ఉమారాణి, వార్డ సభ్యుడు రజినికుమార్, టీచర్లు నారా భాగ్య, పలుగుల సరిత, వివో రజిత, విబికే మెరుగు శోభ, ఆశ వర్కర్లు, పలుగుల విమల, పలుగుల హంస వేణి, కారోబార్ ప్రశాంతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## దత్తాయపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ని సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో వాటర్ ప్లాంట్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తుల కోరిక మేరకు వాటర్ ప్లాంట్‌ను అందజేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ వాటర్ ప్లాంట్‌తో పాటు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న వాటర్ క్యాన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు మల్లు స్వరాజ్యం స్ఫూర్తిదాయకం



మిర్యాలగూడ క్రైం, మార్చి 20 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక టిఎన్ఆర్ గార్డెన్స్‌లో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా నేటి రాజకీయాలు ఉన్నాయని, పదవే పరమావదిగా భావించిన నాయకులు రాజకీయాన్ని సేవాభావంతో కాకుండా వ్యాపారంగా చూస్తున్నారన్నారు. కేంద్రంలోని మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడంతో పాటు అయా సంస్థల్లోప్రభుత్వ వాటాలను ఉపసంహరించుకొని కార్పొరేట్ శక్తులకు కొమ్ముస్తుందన్నారు. మోడికి హటావో..దేశ్‌కో బచావో నినాదంతో అర్ఎస్ఎస్ నేతృత్వంలో పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు పోరాటం చేయాలన్నారు. మల్లు స్వరాజ్యం సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ పీడిత, తాడిత బడుగు బలహీనవర్గాల హక్కుల కొరకు ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధపోరాట సమయంలో అమె చూపిన తెగువ బూర్జువాలను గడగడలాడిందన్నారు. దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలను ఖండించడంతో పాటు విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించడం, ఉపాధిహామీ పథకాన్ని రక్షించుకోవడం తదితర వాటిపై సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఈనెల 26న జనచైతన్య యాత్ర పట్టణానికి వస్తున్న సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు అర్.శ్రీరాంనాయక్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, మంగారెడ్డి, గాదె పద్మ, పాదూరి గోవర్ధన, నంద్యాల కృపాకర్‌రెడ్డి, అయూబ్, శశిధర్‌రెడ్డి, పరుశురాములు కుర్రా సైదానాయక్, మల్లు వంశీరెడ్డి, బక్క శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునికి బెదిరింపు ఫోన్

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మాజీ నక్సలైట్‌తో సహా మరొకరి అరెస్ట్

### -మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి

మిర్యాలగూడ క్రైం,మార్చి 20 ప్రభాతవార

మావోయిస్టులమంటూ ప్రముఖలను టార్గెట్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన ఇరువురి మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి తెలిపారు. సోమవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ జనశక్తి పార్టీ తీవ్రవాద కొరియర్, మాజీ నక్సలైట్‌తో పాటు సిరిసిల్ల జిల్లా కోనారావు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి సుదర్శన్‌రెడ్డి అలియాస్ ప్రమోద్ సిరిసిల్ల ప్రాంతంలో 1996 నుండి 1998 వరకు జనశక్తి తీవ్రవాద పార్టీకి కొరియర్‌గా పనిచేసి పోలీసులకు లొంగిపోయాడన్నారు.



పోలీస్ ఇన్‌ఫార్మార్‌గా పనిచేస్తున్నాడని భావించిన జనశక్తి దళం హైద్రాబాద్, కరీంనగర్‌లో అయనపై దాడి చేయగా తప్పించుకున్నాడని, అదే క్రమంలో 2001లో ప్రాణ రక్షణ కొరకు అయుధ లైసెన్స్ పొందాడన్నారు. అదే క్రమంలో హైద్రాబాద్‌లోని హబ్సిగూడ ప్రాంతంలో నివాసముంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపరం చేసే వాడన్నారు. వ్యాపారంలో నష్టం రావడంతో మొగుల్ల కృష్ణమూర్తితో కలిసి పెద్దపల్లి హన్మంతకొండ, సులాతానాబాద్, కరీంనగర్‌లో బడా వ్యాపారస్తులను టార్గెట్ చేసుకొని మావోయిస్టు పార్టీకి చందాలు ఇవాల్వలంటూ బెదిరింపులకు పాల్పడడంతో పోలీసులు అతని అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్‌నగర్ నివాసి సుంచు మల్లేష్‌తో పరిచయమై పలువురిని డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్‌కు ఫోన్ చేసి ఐదు లక్షలు డిమాండ్ చేశారని, వెంటనే రూ.50వేలు ఫోన్‌పే చేయకుంటే కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించాడన్నారు. భయపడిన సదరు బాధితుడు వెంటనే 10వేలు పంపించాడన్నారు. మిగిలిన డబ్బులు ఇవ్వకుంటే కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించి అ డబ్బులు తీసుకునేందుకు నిందితులు ఇద్దరు సోమవారం అర్టీసి బస్టాండ్‌కు వచ్చి గౌరు శ్రీనివాస్‌కు డబ్బుల నుండి ఫోన్ చేయగా అతడు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. నేరస్తులు పట్టుకున్న పోలీసులు వారిని నుండి రెండు ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో కేసు చేదించిన ఒన్‌టౌన్ రాఘవేందర్, టూటౌన్ ఎస్‌ఐలు కృష్ణయ్య, సైదిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణలను అభినందించారు.

# వడగళ్లకు దెబ్బతిన్న పంటనష్టంపై వ్యవసాయశాఖ అధికారుల సర్వే

చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన అకాల వడగళ్ల వర్షంకు అపార నష్టం చోటు చేసుకుంది. జరిగిన పంట నష్టంపై సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు ఆద్వర్యంలో ఎఇఓలు, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులతో కలిసి క్షేత్ర స్థాయి పర్యటనలో దెబ్బతిన్న వరి, పండ్లు, కూరగాయల తోటలను సందర్శించారు. మందోళ్లగూడెం, ఎస్.లింగోటం, తాళ్లసింగారం, సైదాబాద, పంతంగి గ్రామాల్లో పర్యటించారు. సుమారు 1750 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. మందోళ్లగూడెం, ఎస్.లింగోటం, సైదాబాద గ్రామాల్లో అపార నష్టం జరిగిందన్నారు. సేకరించిన నివేధికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాతరాజు సత్యం, బూరు కృష్ణారెడ్డి, రైతులు, ఎఇఓలు తదితరులున్నారు.





# నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు చేరిన 10వ తరగతి పరీక్ష ప్రత్రాలు

నేరేడుచర్లటౌన్ మార్చి 20 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేది నుండి నిర్వహించే 10వ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాలు సోమవారం నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ప్రగతి ఇంగ్లీష్‌మీడియం, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలలల్లో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 608 మంది విద్యార్ధులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. 10వతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి చత్రునాయక్ పేర్కొన్నారు. వచ్చిన ప్రశ్నపత్రాలను ట్రంక్ పెట్టెలో ఉంచి సీల్ చేసి స్థానికపోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఛీఫ్ సూపరిండెంట్‌లుగా ఎల్.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, డిపార్ట్‌మెంట్ అధికారులగా వీరనారాయణ, వై.వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు వ్యవహరించనున్నారు.

# క్రీడా మైదానాన్ని ప్రారంభించిన జడ్జి

దేవరకొండ,20మార్చి,ప్రభాతవార్త:



దేవరకొండ పట్టణంలో స్థానిక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో షటిల్ క్రీడా మైదానాన్ని సోమవారం దేవరకొండ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.రవీందర్ , అదనపు జూనియర్ సివిల్ జడ్జ అజయ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఒత్తిడిని తగ్గిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు.నిత్యం క్లయింట్లతో బిజిగా ఉండే న్యాయవాదుతు సాయంత్రం విరామ సమయంలో ఆటలు ఆడటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెమ్మికంటి రమాశంకర్, ప్రధాన కార్యదర్శి కర్నాటి సురేష్,సీనియర్ న్యాయవాది షేకాత్, వరప్రసాద్‌రావు, అశోక్, మాడెం రాములు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర్, స్పోర్ట్స సెక్రటరీ రియాజొద్దిన్, న్యాయవాదులు ఉప్పల రమేష్, రవికుమార్, జగదీశ్వర్, మాతంగి సురేష్, శ్రీకాంత్, కోరె శ్రీనివాస్, నూనె సురేష్,ఎర్ర కృష్ణ, వెంకటేష్, బొడ్డు అంజనేయులు , సాయికుమార్, గణేష్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీయర్ స్వామిచే పంచాంగ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వైష్ణవ సంఘం హైదరాబాద్ వారు ఉగాది పంచాంగ ఆవిష్కరణ శ్రీ దేవనాధి జీయర్ స్వామి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరణ కార్యక్రమం డాక్టర్ కె.వి.రమణాచారి ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అధ్యక్షులు సముద్రాల వేణుగోపాల ఆచార్యులు, మాజీ రాష్ట్ర కేంద్ర మంత్రివర్యులు సమక్షంలో నిర్వహించారు. వివిధ విషయములకు సంబంధించిన పండితుల సన్మానములు గావించారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థాన సంస్కృత విద్యాపీఠం యందు విద్యాభ్యాసం చేసి హైదరాబాదులో తిరుపతిలో విద్యాభ్యాసం పూర్తిచేసి యాదాద్రి విద్యాపీఠంలో 28 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించి రిటైర్డ్ అయిన దదూరి రామానుజాచార్యులుని వారి గురువైన సముద్రాల శ్రీనివాసాచార్యులు స్మారక పురస్కారమును రమణాచారి, వైష్టవ సంఘ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు నిర్వాహకులు అందజేశారు.